

ప్రజా వాయిస్

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 112 | ఎడిటర్: మేనం శ్యామ్ | శుక్రవారం 13-11-2026 | పేజీలు: 13

సిరా చుక్క

ఇంటర్మీడియట్ విధానం రద్దు...
పదో తరగతి గడప దాటగానే
వేల రూపాయల ఫీజుల వేట,
కార్పొరేట్ కాలేజీల కబంధహస్తాల్లో
నలిగిపోయిన పసిప్రాయపు ఆట..
చదువంటే వ్యాపారమై
మాఫియా రాజ్యమేలిన వేళ,
పేదవాడి కలలకు ఇన్నాళ్లుగా
అడ్డుగోడలే నిలిచాయి...
లోకమంతా ఒక్కటైతే
మన వద్దే ఈ విభజన ఎందుకు....?
ఇక ఆ చింత లేదు.. సాంత బడిలోనే
ఇంటర్మీడియట్ అడుగుపెడుతోంది..
పల్లె బడి ఒడిలోనే'ప్లస్ టు' చదువు
కొలువుదీరుతోంది,
ఫీజులు కట్టలేక మధ్యలోనే
ఆగిపోయే చదువులకు
ఇక శాశ్వతంగా తెరపడుతోంది...
అయితే, ఈ విప్లవం సంపూర్ణం కావాలంటే
ఒక్కటే బలమైన చట్టం కావాలి..
ప్రభుత్వ జీతం తీసుకునే అధికారుల బిడ్డలు,
ప్రజల ఓట్లతో గెలిచిన నేతల వారసులు
అందరూ కచ్చితంగా ప్రభుత్వ బడికే రావాలి..
ఆ రోజు వస్తే..బడులకు కొత్త వెలుగు వస్తుంది,
బోధనలో నాణ్యత పెరుగుతుంది..
పేద, ధనిక తేడా లేకఅందరూ
ఒకే బెంచీపై కూర్చుని చదివే ఆ రోజే,
మన విద్యావ్యవస్థలో
అసలైన స్వర్ణయుగం మొదలవుతుంది

రాగిపని బ్రహ్మచారి ., నల్గొండ

హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్, ఫైర్ డీజీగా సజ్జనార్

- 21 మంది సీనియర్ ఐపీఎస్‌లకు కొత్త బాధ్యతలు
- జీవో నంబర్ 1654తో నవంబర్ 12న ప్రభుత్వ ఉత్తర్వులు
- హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ నియామకం
- ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా వీసీ సజ్జనార్
- ఏసీబీ డీజీగా చారు సిన్హా.. జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా
- ఆర్టీసీ, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ట్రాఫిక్ విభాగాల్లోనూ కీలక మార్పులు

ప్రజా వాయిస్, హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖలో భారీ స్థాయిలో అధికారుల బదిలీలు, నియామకాలు జరిగాయి. 21 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 12న ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జారీ చేసిన జీవో నంబర్ 1654 ప్రకారం కీలక విభాగాలకు కొత్త అధికారులను నియమించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నుంచి మొదలుకొని ఏసీబీ, సీఐడీ, జైళ్లు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ట్రాఫిక్ విభాగాల వరకు మార్పులు చేపట్టారు.

సజ్జనార్‌కు ఫైర్ డీజీ బాధ్యతలు

ఇప్పటివరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన వీసీ సజ్జనార్‌ను తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీ బాధ్యతలు కూడా అప్పగించారు. ఆయన స్థానంలో లా అండ్ ఆర్డర్ డీజీపీగా ఉన్న మహేశ్ భగవత్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమించారు.



ఏసీబీ, సీఐడీ, జైళ్ల శాఖల్లో మార్పులు

చారు సిన్హాను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీపీగా నియమించడంతో పాటు సీఐడీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జైళ్ల శాఖ డీజీగా ఉన్న సౌమ్య మిశ్రాను ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్, భరోసా విభాగాల డీజీపీగా బదిలీ చేశారు. ఆర్గనైజేషన్, లీగల్ విభాగాల అదనపు బాధ్యతలను కూడా ఆమెకు కేటాయించారు. స్వాతి లక్రాను జైళ్ల శాఖ డీజీపీగా నియమించారు.

ఆర్టీసీ, గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌కు కొత్త అధికారులు

గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీపీగా ఉన్న అనిల్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్‌ను నియమించారు. అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా అకున్ సబర్వాల్‌కు బాధ్యతలు అప్పగించారు. పౌరసరఫరాల కమిషనర్‌గా వై. నాగిరెడ్డిని నియమించారు.



ట్రాఫిక్, ఇతర విభాగాల్లోనూ నియామకాలు

తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో (టీజీ-టీఎంఏఆర్ఎస్) డైరెక్టర్‌గా ఎం. స్టీఫెన్ రవీంద్రను నియమించారు. ఏసీబీ డైరెక్టర్‌గా ఎస్. చంద్రశేఖర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

మల్టీ జోన్-1 ఐజీగా కార్తికేయ నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌తో పాటు టీజీ-టీఎంఏ ఆర్ఎస్ జాయింట్ డైరెక్టర్‌గా డి. జోయల్ దేవిస్ నియమితులయ్యారు. ఫ్యూచర్ సిటీ జాయింట్ సీపీగా ఉన్న జి. చందన దీప్తికి జోగులాంబ జోన్-7 డీఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో పరిపాలనా మార్పులు, విభాగాల పనితీరు మెరుగుదల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల ద్వారా స్పష్టమవుతోంది. పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించడంతో పోలీస్ శాఖలో ఈ మార్పులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో శేఖర్ మాస్టర్‌కు స్వల్ప గాయాలు

- సినిమా షూటింగ్ ముగించుకుని తిరిగి వస్తుండగా ప్రమాదం
- శంషాబాద్ మండలం ముచ్చింతల్ వద్ద ఘటన
- శేఖర్ మాస్టర్‌కు స్వల్ప గాయాలు
- రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2 లో



2027–28 నుంచి 12వ తరగతి విధానం

- పాఠశాల విద్యలో ఇంటర్ బోర్డు విలీనం
- ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విధానంలో మార్పులు
- నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్యగా విభజన
- 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ విద్య
- 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్య
- లెక్చరర్లు, సిబ్బంది ఉద్యోగ, పదవీ విరమణ ప్రయోజనాలకు ఇబ్బంది ఉండదని సీఎం హామీ

ప్రజా వాయిస్, హైదరాబాద్: తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ప్రత్యేక ఇంటర్మీడియట్ విద్యావిధానానికి ముగింపు పలుకుతూ, 2027–28 విద్యా సంవత్సరం నుంచి 10+2 విధానాన్ని



అమలు చేయాలని నిర్ణయించింది. ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావడంతోపాటు, జూనియర్ కాలేజీల్లోని 11, 12 తరగతులను పాఠశాల విద్యలో భాగంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

మూడు దశల్లో కొత్త విద్యావిధానం

కొత్త విధానంలో విద్యావ్యవస్థను మూడు విభాగాలుగా పునర్వ్యవస్థీకరించనున్నారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ విద్య, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్యగా విభజించనున్నారు. ఇప్పటివరకు పదో తరగతి తర్వాత విద్యార్థులు జూనియర్ కాలేజీల్లో చేరి ఇంటర్మీడియట్ చదువుతుండగా, ఇకపై 11, 12 తరగతులు కూడా పాఠశాల విద్యా వ్యవస్థలోనే కొనసాగనున్నాయి.

డ్రాపౌట్లను తగ్గించడమే లక్ష్యం

పదో తరగతి తర్వాత సగటున 40 శాతం మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీరిలో బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో డ్రాపౌట్లు తక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. దేశంలోని 18 రాష్ట్రాల్లో ఇప్పటికే 12వ తరగతి వరకు ఒకే విద్యావ్యవస్థ కొనసాగుతోందని తెలిపారు.

కార్పొరేట్ కాలేజీల ఒత్తిడి ఉన్నా..

ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేసే నిర్ణయంతో కార్పొరేట్ కాలేజీలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై తనపై ఒత్తిడి ఉందని సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. అయినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో

మిగతా 2లో

సోనియా ఆత్మకథ 'అబద్ధాల మూట'

- పీవీ సేవలను విస్మరించారు
- సోనియా గాంధీ ఆత్మకథపై తెలంగాణ బీజేపీ నేత విమర్శలు
- పీవీ నరసింహారావు సేవలను ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆరోపణ
- మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చింది పీవీనే
- కాంగ్రెస్ పార్టీని నిలబెట్టడంలో పీవీ కీలక పాత్ర
- పీవీ సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

2 లో



భారత్ సమ్మిట్‌లో రాజకీయ కుట్ర ఏముంది?

- బీజేపీపై వీహెచ్ ఫైర్
- భారత్ సమ్మిట్‌పై రామచంద్రరావు వ్యాఖ్యలకు వీహెచ్ కౌంటర్
- పెట్టుబడుల కోసం విదేశీ ప్రతినిధులు వస్తే కుట్ర ఎలా అవుతుందని ప్రశ్న
- ఇప్పటికే బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందంటూ విమర్శ
- జనగణనలో ఓబీసీ కాలమ్ లేకపోవడంపై అభ్యంతరం
- బీసీలకు న్యాయం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీత



ప్రజా వాయిస్, హైదరాబాద్: భారత్ సమ్మిట్ వెనుక రాజకీయ కుట్ర ఉందంటూ బీజేపీ నేత రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు తీవ్రంగా తప్పుబట్టారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రతినిధులు తెలంగాణకు వస్తుంటే అందులో రాజకీయ కుట్ర ఏముందని ప్రశ్నించారు. విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తమకు ఓట్లు వేస్తారా? ఇందులో రాజకీయ దురుద్దేశం ఎలా ఉంటుందని నిలదీశారు.

పెట్టుబడుల సమ్మిట్‌పై అనవసర విమర్శలు

తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడం, రాష్ట్ర అభివృద్ధికి ప్రపంచ దేశాలతో సంబంధాలు బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా సమ్మిట్ నిర్వహిస్తుంటే దానిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని వీహెచ్ అన్నారు. ఇప్పటికే బీజేపీ ఉన్న ఓట్లనే చోరీ చేస్తోందని విమర్శిస్తూ.. విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తమకు ఓట్లు వేస్తారా? అంటూ ఎద్దేవా చేశారు.

బీసీలకు న్యాయం చేయడానికి బీజేపీ భయం

బీసీలకు న్యాయం జరిగితే రాహుల్ గాంధీ ఎక్కడ ప్రధాన మంత్రి అవుతారోనని బీజేపీ భయపడుతోందని వీహెచ్ ఆరోపించారు. అందుకే జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చకుండా జనగణన నిర్వహిస్తోందని విమర్శించారు. బీసీల ఓట్లు కావాలని కోరుకునే బీజేపీ,

మిగతా 2లో

ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం శంకర్ గౌడ్ కుమారుడికి ఉద్యోగం

- హేమంత్ గౌడ్‌కు ఆర్టీసీలో ఉద్యోగ నియామకం
- రికార్డ్ ట్రెజరర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు
- మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం
- శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం
- ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా అందించిన ఆర్టీసీ ఉద్యోగులు

2 లో



హరీశ్‌రావు ఇలాకాలో కవిత పర్యటన

- సిద్దిపేటలో టీఆర్ఎస్ కార్యాలయానికి శంకుస్థాపన
- నవంబర్ 13న సిద్దిపేటలో కవిత పర్యటన
- తెలంగాణ అమరవీరుల స్తూపం సమీపంలో పార్టీ కార్యాలయం
- హైదరాబాద్, నిజామాబాద్ తర్వాత సిద్దిపేటలో నిర్మాణం
- ఉదయం 9 గంటలకు సిద్దిపేటకు చేరుకోనున్న కవిత
- శంకుస్థాపన అనంతరం మీడియాతో మాట్లాడనున్న పార్టీ అధినేత్రి



ప్రజా వాయిస్, సిద్దిపేట: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత నేడు (నవంబర్ 13) సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేయనున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రంగధాంపల్లి చౌరస్తాలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం సమీపంలో ఈ కార్యక్రమం జరగనుంది.

పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

హైదరాబాద్, నిజామాబాద్ నగరాల తర్వాత సిద్దిపేటలో తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కవిత పర్యటనకు పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఉదయం 10 గంటలకు రంగధాంపల్లి చౌరస్తాకు చేరుకోనున్న ఆమె కార్యాలయ భవన నిర్మాణానికి

మిగతా 2లో



ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం శంకర్ గౌడ్ కుమారుడికి ఉద్యోగం

ప్రజా వాయిస్, హైదరాబాద్: ఆర్టీసీ సమ్మె సమయంలో ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చింది. ఆయన కుమారుడు హేమంత్ గౌడ్‌కు ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రికార్డ్ ట్రెజరర్‌గా నియమిస్తూ జారీ చేసిన అపాయింట్‌మెంట్ లెటర్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి హేమంత్ గౌడ్‌కు అందజేశారు.

సమ్మె సమయంలో విషాదం

గతంలో ఆర్టీసీ సమ్మె సందర్భంగా తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేసిన శంకర్ గౌడ్ ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్టీసీ ఉద్యోగుల కోసం ప్రాణాలు కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వం అప్పుడే హామీ ఇచ్చింది.

కుటుంబానికి కోటి రూపాయల పరిహారం

తాజాగా హేమంత్ గౌడ్‌కు ఉద్యోగ నియామక పత్రం అందించడంతో పాటు శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్టీసీ తరఫున పరిహారం కూడా అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వగా, ఆ మొత్తం కోటి రూపాయలుగా సమకూరింది. ఈ మొత్తాన్ని శంకర్ గౌడ్ కుటుంబానికి నష్టపరిహారంగా అందించారు.తండ్రిని కోల్పోయిన కుటుంబానికి ఉద్యోగంతో భరోసా కల్పించడంతో పాటు, తోటి ఉద్యోగులు తమ వంతు సహకారం అందించడం ఆర్టీసీ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

యాసంగిలో వరికి ప్రత్యామ్నాయ పంటలు

- మూడు కేటగిరీలుగా వ్యవసాయ శాఖ ప్రణాళిక
- యాసంగిలో వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం
- తక్కువ నీటి వసతి ఉన్న ప్రాంతాలకు పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు
- ఒక మోస్తరు నీటి వసతి ఉన్న చోట నూనెగింజలు, వాణిజ్య పంటలు
- నిరంతర నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో కూరగాయల సాగుకు ప్రాధాన్యం
- రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ఏఈఓల కార్యక్రమాలు



ప్రజా వాయిస్, హైదరాబాద్: రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రాంతాల వారీగా నీటి లభ్యత, భూగర్భ జలాల మట్టాన్ని పరిగణనలోకి తీసుకుని పంటల సాగుపై మార్గదర్శకాలను రూపొందించింది. రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ పంటలను మూడు కేటగిరీలుగా విభజించింది.

తక్కువ నీటి వసతి ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక సూచనలు

యాసంగిలో వరి సాగుకు అధికంగా నీరు అవసరమవుతుంది. వేసవిలో సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉండటంతో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులు భావిస్తున్నారు. వర్షాధార ప్రాంతాలు, బోర్లు, బావుల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్న భూముల్లో శనగ, జొన్న, కుసుమ, పెసర, మినుము, సజ్జ వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.

మోస్తరు నీటి వసతికి నూనెగింజలు

ఒక మోస్తరు సాగునీటి సదుపాయం ఉన్న భూముల్లో వాణిజ్య, నూనె గింజల పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ శాఖ సూచించింది. ఈ కేటగిరీలో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను చేర్చింది. వీటి సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం వచ్చే అవకాశాలపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.

నిరంతర నీటి వసతి ఉంటే కూరగాయలు

నిరంతర నీటి సదుపాయంతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించాలని నిర్ణయించారు. దీనివల్ల రైతులకు తరచూ ఆదాయం లభించడంతో పాటు రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాగు మెళకువలపై రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయడం ద్వారా యాసంగిలో సాగునీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.



కొవిడ్ కేసులో నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి
- చలకుర్తి ఎన్నికల ప్రచారంలో కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలు
- మాస్కులు ధరించకుండా, భౌతిక దూరం పాటించకుండా ప్రచారం చేశారని కేసు
- నిందితుడి వాంగ్మూలం నమోదు ప్రక్రియలో భాగంగా హాజరు
- కోర్టు పరిసరాల్లో పోలీసుల పటిష్ఠ భద్రత

ప్రజా వాయిస్, హైదరాబాద్:2021 నాగార్జునసాగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కొవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారణలో భాగంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) సెక్షన్ 313 కింద నిందితుడి వాంగ్మూలం నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే సీఎం స్వయంగా న్యాయస్థానానికి హాజరయ్యారు.

2021లో నమోదైన కేసు

ఈ ఘటన 2021 ఏప్రిల్ 11న చోటుచేసుకుంది. అప్పట్లో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామంలో పర్యటించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆ సమయంలో కరోనా వ్యాప్తి నేపథ్యంలో కొవిడ్ నిబంధనలు అమల్లో ఉన్నాయి. ప్రచారంలో మాస్కులు ధరించకుండా, భౌతిక దూరం పాటించకుండా వ్యవహరించారనే ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో విచారణలో ఉంది.

సీఆర్‌పీసీ 313 కింద వాంగ్మూలం

క్రిమినల్ కేసుల విచారణలో భాగంగా నిందితుడిపై నమోదైన ఆరోపణలు, సాక్ష్యాలకు సంబంధించి అతడి వివరణ తెలుసుకునేందుకు సీఆర్‌పీసీ సెక్షన్ 313 కింద న్యాయస్థానం ప్రశ్నలు అడుగుతుంది. ఈ ప్రక్రియలో భాగంగా రేవంత్‌రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం.

కోర్టు వద్ద కట్టుదిట్టమైన భద్రత

ముఖ్యమంత్రి కోర్టుకు హాజరైన నేపథ్యంలో నాంపల్లి కోర్టు ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. రాకపోకలను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.2021లో నమోదైన ఈ కేసులో ముఖ్యమంత్రి స్వయంగా కోర్టుకు హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. అయితే కొవిడ్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలపై ఇంకా న్యాయస్థానంలో విచారణ కొనసాగుతున్నందున, కేసులో తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.

హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ ఫైర్ డీజీగా సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు

కొత్త విద్యావిధానం అమలుతో జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం భరోసా ఇచ్చారు. వారి ఉద్యోగ భద్రతతో పాటు పదవీ విరమణ ప్రయోజనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. తన నిర్ణయాల్లో లోటుపాట్లు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, విద్యావ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని అధికారులకు తెలిపారు.

ఆరు దశాబ్దాల విద్యావిధానంలో మార్పు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీవీ నరసింహారావు విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో 1969–70లో ప్రత్యేక ఇంటర్మీడియట్ విధానం ప్రారంభమైంది. అప్పటి నుంచి కొనసాగుతున్న ఈ వ్యవస్థలో ఇప్పుడు మార్పులు రానున్నాయి. అయితే కొత్త విధానం అమలుకు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, బోధనా సిబ్బంది, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కీలకం కానుంది. ఈ మార్పులు విద్యార్థులు, అధ్యాపకులు, ప్రైవేటు విద్యాసంస్థలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది.

హరీశ్‌రావు ఇలాకాలో కవిత పర్యటన

భూమిపూజ నిర్వహిస్తారు.

ఆలయం, దర్గా, చర్చిలో ప్రార్థనలు

శుక్రవారం ఉదయం 7 గంటలకు బంజారా హిల్స్‌లోని తన నివాసం నుంచి కవిత బయలుదేరుతారు. ఉదయం 9 గంటలకు సిద్దిపేట చేరుకుని శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మినార్ సమీపంలోని జానుల్లా షా దర్గాలో చాదర్ సమర్పిస్తారు. ఆ తర్వాత ఆర్డీవో కార్యాలయం సమీపంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

11 గంటలకు మీడియా సమావేశం

భూమిపూజ కార్యక్రమం అనంతరం ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయ నిర్మాణ స్థలంలో కవిత మీడియాతో మాట్లాడనున్నారు. ఈ పర్యటనలో ఆమె చేసే వ్యాఖ్యలు, సిద్దిపేట వేదికగా వెల్లడించే రాజకీయ అంశాలపై ఆసక్తి నెలకొంది.



సోనియా ఆత్మకథ 'అబద్ధాల మూట'

ప్రజా వాయిస్, హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంపై భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు మనవడు, తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పుస్తకం 'అబద్ధాల మూట' అని అభివర్ణించారు. దేశానికి, కాంగ్రెస్ పార్టీకి పి.వి. నరసింహారావు చేసిన సేవలను సోనియా గాంధీ ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని ఆరోపించారు.

గాంధీ కుటుంబానికి అలవాటే..

కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం కోసం పార్టీలోని సొంత నాయకులను విస్మరించడం, వారిని కించపరచడం గాంధీ కుటుంబానికి అలవాటేనని సుభాష్ వ్యాఖ్యానించారు. సోనియా ఆత్మకథలో పి.వి. ప్రస్తావనకు తగిన గుర్తింపు లేకపోవడం తమకు పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదన్నారు.

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా, దక్షిణ భారతదేశం నుంచి ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన తొలి వ్యక్తిగా పి.వి. నరసింహారావు గుర్తింపునకు అర్హులని సుభాష్ స్పష్టం చేశారు. పి.వి. లేకుంటే దేశంలో ఆర్థిక సంస్కరణలు సాధ్యమయ్యేవా? అని ప్రశ్నించారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌పై తనకు గౌరవం ఉందని చెబుతూనే, కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా విమర్శలు ఎదురైనా ఆయనను ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చి సంస్కరణలకు మద్దతు ఇచ్చింది పి.వీయేనని గుర్తుచేశారు.

కాంగ్రెస్‌ను నిలబెట్టిన పీవీ

రాజీవ్ గాంధీ మరణానంతరం కాంగ్రెస్ పార్టీని చెక్కుచెదరకుండా ఉంచడంలో పి.వి. కీలక పాత్ర పోషించారని సుభాష్ పేర్కొన్నారు. దేశానికి, కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలందించిన మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావును సోనియా గాంధీ ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. సోనియా ఆత్మకథలో ఎమర్జెన్సీ కాలంతో పాటు కేంద్రంలో గాంధీ కుటుంబం అధికారంలో ఉన్న సమయానికి సంబంధించిన చారిత్రక తప్పిదాలు కూడా ఉన్నాయని ఆరోపించారు.

పీవీకి భారతరత్నతో గౌరవం

దివంగత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2024లో ఆయనకు భారతరత్న ప్రకటించిందని ఎన్.వి. సుభాష్ గుర్తుచేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు పునాది వేసిన నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యల సారాంశం.

భారత్ సమ్మిట్‌లో రాజకీయ కుట్ర ఏముంది?

మొదటి పేజీ తరువాయి

వారికి మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.

మతం పేరుతో రాజకీయాలెందుకు?

సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత్‌ను విడగొట్టాలని చెప్పారా? అని ప్రశ్నించిన వీహెచ్.. బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేయడం ఎందుకని నిలదీశారు. దేశ ఐక్యత, అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.



లక్షల్లో ఫీజులు.. విద్యార్థులతో బస్సు నెట్టింపులు!

- అప్పా జంక్షన్ వద్ద మొరాయించిన సుజాత స్కూల్ బస్సు
- రోడ్డుపైకి దిగి బస్సును నెట్టిన విద్యార్థులు
- బస్సులు పిల్లలను తీసుకెళ్లాలా? పిల్లలే బస్సులను నెట్టాలా?
- అధికారులూ ఫిట్‌నెస్ తనిఖీలు చేస్తున్నారా?
- లేక చూసీచూడనట్లు గాలికి వదిలేస్తున్నారా? అంటూ చూపరులు ఆగ్రహం

మొయినాబాద్(ప్రజావాయిస్): విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల యాజమాన్యం.. విద్యార్థులతో బస్సు నెట్టించే పరిస్థితి తీసుకురావడమేంటి? లక్షల్లో ఫీజులు వసూలు చేసే సుజాత స్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల భద్రతపై ఉన్న శ్రద్ధ ఇదేనా?అంటూ మొయినాబాద్‌లోని సుజాత స్కూల్ బస్సు ఘటన ఇప్పుడు ఈ ప్రశ్నలనే లేవనెత్తుతోంది.గురువారం ఉదయం అప్పా జంక్షన్ వద్ద సుజాత స్కూల్ బస్సు మొరాయించడంతో విద్యార్థులు కిందకు దిగి బస్సును నెట్టాల్సి వచ్చింది. ఈ దృశ్యాన్ని చూసిన చూపరులు ప్రశ్నించగా, సమాధానం చెప్పాల్సిన డ్రైవర్ వీడియో తీయొద్దంటూ పేర్కొన్నారట. ఫీజులు వసూలు చేసేటప్పుడు చూపించే శ్రద్ధ.. బస్సుల ఫిట్‌నెస్, విద్యార్థుల భద్రతపై ఎందుకు చూపించడం లేదు? బస్సులు పిల్లలను తీసుకెళ్లాలా? పిల్లలే బస్సులను నెట్టాలా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు చేపట్టాలి. లేదంటే చిన్నారుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు?అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో శేఖర్ మాస్టర్‌కు స్వల్ప గాయాలు



ప్రజా వాయిస్, హైదరాబాద్: ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న వాహనం గురువారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురైంది. శంషాబాద్ మండలం ముచ్చింతల్ వద్ద ఇన్నోవా క్రిస్టా, మరో వాహనం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శేఖర్ మాస్టర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

షూటింగ్ నుంచి తిరిగి వస్తుండగా..

మహేశ్వరం మండలం గొల్లూరులో జరుగుతున్న ఓ సినిమా షూటింగ్‌ను ముగించుకుని శేఖర్ మాస్టర్ తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ముచ్చింతల్ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న ఇన్నోవా క్రిస్టా మరో వాహనాన్ని ఢీకొట్టినట్లు సమాచారం.

ధ్వంసమైన వాహనాలు..

ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అరవింద్ సివిల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ కార్యాలయం ప్రారంభం!

- నూతన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన యువ ఇంజనీర్ అరవింద్
- మోమిన్ పేట్ లో ప్రముఖుల అభినందనలు

ప్రజావాయిస్ / మోమిన్‌పేట్:వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలో దుర్గంచెరువు గ్రామానికి చెందిన యువ సివిల్ ఇంజనీర్ అరవింద్ నూతనంగా ఏర్పాటు చేసిన సివిల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రారంభోత్సవం సందడిగా సాగింది.యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా తమ విద్య, నైపుణ్యంతో స్వయం ఉపాధి రంగంలోకి అడుగు పెట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. నాణ్యమైన నిర్మాణ సేవలతో ప్రజల నమ్మకాన్ని సంపాదించి వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని అరవింద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజ అభివృద్ధికి శుభపరిణామం అని కొనియాడారు.

రహస్యంగా వస్తారు ఆదేశాలు జారీ చేస్తారు?

- ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ ఒక రహస్యమేనా!
- జిల్లా అధికారులు పర్యవేక్షణ చుట్టపు చూపేనా?
- ప్రభుత్వ వైద్యశాల అనేక సమస్యలకు నిలయం!
- ఒంటెద్దు పోకడ విధానంతో పారిశుద్ధ్య విభాగం?
- సరియైన వసతులు లేవని చెప్పిన స్పందించని జిల్లా యంత్రాంగం?
- పలు పత్రికల్లో కథనాలు వచ్చిన మారని పనితనం!
- అయ్యా కలెక్టర్ గారు రహస్యంగా పర్యటన చేస్తే అంతా బట్టబయలే!?



ప్రజా వాయిస్ అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రి పనితీరును పర్యవేక్షించాల్సిన జిల్లా యంత్రాంగం ఓ రహస్యంగా వస్తారు ఆదేశాలు జారీ చేస్తూ ఉంటారు. ఇటువంటి విధానం చుట్టపు చూపు లెక్క ఉన్నట్లు ప్రజానీకం సైతం విమర్శిస్తున్నారు. ప్రభుత్వం దవాఖానాల నందు అనేక సమస్యలకు పుట్టినిల్లుగా ఉన్నప్పటికీ పారిశుద్ధ్య విభాగం మాత్రం ఒంటెద్దు పోకడ విధానాన్ని పాటించినప్పటికీ జిల్లా యంత్రాంగం సైతం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తేటతెల్లమవుతుంది సరైన వసతులు ఇవ్వని ఉన్నత స్థాయి అధికారులకు కిందిస్థాయి సిబ్బంది తెలియజేసినప్పటికీ సర్దుబాటు చేయలేక చేతులెత్తేయడంతో అనేక ఇక్కట్లకు గురవుతున్నట్లు తెలుస్తుంది పలు పత్రికల్లో కథనాలు వచ్చిన శానిటరీ విభాగానికి చెందిన కొందరు తీరు మార్చుకోవటం లేదని అటువంటి వారిని బదిలీ చేసి పాతవారికి అట్టి విభాగాన్ని బదిలీ చేస్తే కొంతవరకు పారిశుద్ధ్య విభాగం పనితీరు మెరుగుపడి వ్యాధిగ్రస్తులకు మేలు జరిగే అవకాశం ఉంటుందని విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా కొందరు విధులకు హాజరు కాకుండానే వచ్చినట్లు రిజిస్టర్లు నమోదు కార్యక్రమాలు జరిపించడం ఒక చర్చి నియామమే ఇటువంటి కార్యక్రమాలు కాకుండా నిత్యం పనిచేసే ఉద్యోగస్తులకు టాయిలెట్లు బాత్రూమ్స్ సరిగా లేవని అంతేకాకుండా వ్యాధిగ్రస్తులకు అందాల్సిన మెటీరియల్ అందకపోవడం వంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి తెలియజేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమైన చెప్పుకోవచ్చు దీనికి ప్రధాన కారణం ఆసుపత్రి నందు ఓ సూపర్నెంట్ తన వంతు ఒకటి పోవడంతో ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని అటువంటి అధికారి 30 పడకల ఆసుపత్రికి సూపరింటెండ్ గా రావడం పట్టణ ప్రజలు చేసుకున్న దురదృష్టకరమని పట్టణంలో ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పారిశుద్ధ్యం పడకేసిందని ఫిర్యాదులు చేసినప్పటికీ సర్దుబాటు చేయలేక చేతులెత్తేసిన సూపర్నెంట్ వారానికి ఒక్కరోజు రావడం తనిఖీల్లో భాగంగా తూతూ మంత్రంగా తమ విధి నిర్వహణలో కొనసాగించడం వంటివి కొనసాగుతున్నాయని కొందరు మాత్రం ఏసీ గదుల్లోనే దిష్టి వేసి పని వేళలో విశ్రాంతిని తీసుకుంటున్నారే తప్ప విధి నిర్వహణలో ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవని భారీగా విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా అశ్వారావుపేట ప్రభుత్వ దవాఖాన నందు జరుగుతున్న అక్రమాలను వెలుగులు తీయాలంటే మీడియా ప్రవేశం ఎంతగానో అవసరం ఉంది కానీ అటువంటి విధానాన్ని జిల్లా నాయకులు ఆసుపత్రి సూపర్నెంట్ వంటి వారు నియంత్రించి కట్టడి చేయటం వల్ల ఆసుపత్రి నందు జరుగుతున్న అన్యాయం వెలికలను తీసే పరిస్థితి లేకుండా పోతుందని అప్పటికి కొన్ని పత్రికలలో పలు కథనాలు రాసిన ఫలితం మాత్రం శూన్యం అని చెప్పుకోవచ్చు ఇంత జరుగుతున్న జిల్లా యంత్రాంగం మాత్రం అమావాస్యకి పౌర్ణమికి వచ్చినట్లు రహస్యంగా పర్యవేక్షించి అట్ట సమాచారాలను మీడియాకు తెలియజేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలతో పాటు అధికారులను సైతం హెచ్చరించి వారికి అనేక రకాలుగా వార్నింగ్ జారీ చేయడం సర్వత్ర విమర్శలకు దారితీస్తున్నాయి ఏది ఏమైనా అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది బదిలీలు కాకుండా ఉండటమే ప్రధాన కారణమని తెలుస్తుంది.

రెగ్యులర్ పోస్టులు ఒకచోట డిప్యూషన్ మరొకచోట?

ప్రభుత్వ ఆసుపత్రి నందు అనేక సంవత్సరాలుగా కొందరు విధులు నిర్వహించడం రాజకీయ నాయకులకి కలిసి వచ్చిన వరంగా మారిన ప్పటికీ ప్రజలకు మాత్రం శాపంగా మారింది అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాల దాటిన పిమ్మట ఒకే చోట ఉండనీకుండా ప్రభుత్వం బదిలీ చేసినప్పటికీ కొందరు కావాలని మరల బదిలీ చేసిన ప్రదేశం నుండి డిప్యూటేషన్ తో ఆసుపత్రి నందు విధులు నిర్వహిస్తున్నారని ప్రచారం లేకపోలేదు ఉద్యోగం ఒకచోట జీతాలు మరొక చోట అన్నట్లుగా వారి విధానం కొనసాగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు అనేక సమస్యలు నిలయంగా మారినాయని ముఖ్యంగా పారిశుద్ధ విభాగంలో ఓ వ్యక్తి తమ నచ్చిన రీతిలో విధి నిర్వహణలో కొనసాగిస్తున్న వారిని కాపాడే విధానంలో హాస్పటల్ సూపర్డెంట్ ఉంటున్నారని ఇటువంటి వారిని వెంటనే బదిలీ చేస్తే అశ్వారావుపేట పట్టణ ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

- రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అమీన్పూర్ ప్రజల కల సాకారం కాబోతోంది

పటాన్ చెరువు ప్రజావాయిస్ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను గురువారం నాడు అధికారులతో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు అనంతరం ఎంపీ మాట్లాడుతూ అమీన్పూర్ ప్రజలకు మెరుగైన రోడ్డు ప్రయాణం కల్పించేందుకు వీలుగా తన వంతు కృషికి తగ్గ ఫలితం రావడం శుభ సూచకమని అన్నారు గత కొన్ని సంవత్సరాల కాలం నుండి బిహెచ్ఎల్ చౌరస్తా నుండి అమీన్పూర్ వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం కోసం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పలు దశలవారీగా రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయడం జరిగిందన్నారు రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు అవసరమైనటువంటి రవాణా సదుపాయం అమీన్పూర్ ప్రజల కలలను సహకారం చేసిందన్నారు రోడ్డును అందంగా ముస్తాబు చేసి రోడ్డు మధ్యలో డివైడర్ రోడ్డుకు ఇరువైపులా పచ్చని ఆహ్లాదకరమైన టువంటి వాతావరణాన్ని సృష్టించాలని ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులతో అన్నారు ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ సమస్య తీరాన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు అమీన్పూర్ ఏరియా ఉన్నతాధికారులు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

భువనగిరిలో విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం!

- బ్లాక్ మార్కెట్ లో గుట్కా విక్రయాలు.. అధికారుల నిఘా ఏది?
- గ్రామాలు, తండాలకు విస్తరిస్తున్న సరఫరా వ్యవస్థ
- ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న అక్రమ విక్రయాలపై చర్యలేవి?

ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గుట్కా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోందని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిషేధిత గుట్కా ఉత్పత్తులను కొందరు వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భువనగిరి పట్టణానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలు, తండాలు, గూడాల నుంచి వచ్చే వ్యాపారులు హోల్‌సేల్ ధరలకు గుట్కా ఉత్పత్తులను కొనుగోలు చేసి, తిరిగి గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు సేల్స్‌మెన్లు వాహనాల ద్వారా గ్రామ గ్రామాన తిరుగుతూ సరఫరా చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వం నిషేధించిన గుట్కా ఉత్పత్తులు బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు సమర్థవంతమైన తనిఖీలు నిర్వహించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరికి నచ్చిన ధరలకు వారు విక్రయిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.గుట్కా వినియోగం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అక్రమ నిల్వలు, రవాణా, విక్రయాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అధికారుల మౌనం వెనుక కారణమేంటి?భువనగిరి పట్టణంలో గుట్కా విక్రయాలపై ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు నిర్వహించారు? ఎంతమేరకు అక్రమ నిల్వలను గుర్తించారు? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.







కరువుకు సాయం లేదు.. సర్కారుకు కనికరం లేదు.!

- ఎటు చూసినా రైతన్నకు కన్నీళ్లే.. కష్టానికి గిట్టుబాటు ఏదీ.?
- కరువు పరిహారం ఊసే లేదు.. కొనుగోలు కేంద్రాల జాడే లేదు
- కళ్ల ముందే పంట.. చేతికందని మద్దతు ధర
- రోడ్లపైనే ధాన్యం కుప్పలు.. దళారుల చేతిలో రైతన్నలు
- ఐకేపీ కేంద్రాలు తెరిచి బోనస్ చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్

జా వాయిస్,కోదాడ: కరువు కష్టాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోగా, చేతికొచ్చిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేక అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. గురువారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు నష్టపోయిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పటివరకు రైతులకు పరిహారం అందించలేదన్నారు. కరువు ప్రకటనలకే పరిమితమైందని, రైతులకు మాత్రం ఎలాంటి భరోసా కల్పించడం లేదని మండిపడ్డారు.మరోవైపు వరి కోతలు పూర్తయి ధాన్యం అమ్ముకునే సమయం వచ్చినా ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు రోడ్లపైనే ధాన్యం కుప్పలు పోసుకుని రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తోందని, వారు ధరలు తగ్గించి రైతులను నష్టాలపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి బోనస్ చెల్లించడంతో పాటు వెంటనే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు పరిహారాన్ని తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతాంగంతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు.

మద్యం మత్తుకు కళ్లెం

- ట్రాఫిక్ డ్యూటీతో గుణపాఠం!
- బ్రీత్ అనలైజర్ లో 241 రీడింగ్
- నిందితుడికి ట్రాఫిక్ డ్యూటీ శిక్ష



ప్రజావాయిస్/వికారాబాద్: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ బ్రీత్ అనలైజర్ పరీక్షలో 241 రీడింగ్ నమోదైన వ్యక్తిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ ట్రాఫిక్ డ్యూటీ శిక్ష విధించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిలో రోడ్డు భద్రతపై బాధ్యత పెంపొందించేందుకు ట్రాఫిక్ డ్యూటీ, సోషల్ సర్వీస్ వంటి శిక్షలు విధిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

వికారాబాద్ పోలీసుల విజ్ఞప్తి:

మద్యం సేవించి వాహనం నడపడం మీ ప్రాణాలకే కాకుండా ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదకరం. క్షణిక నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుంది. కాబట్టి మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలని వికారాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రూ.22 కోట్ల ఆసుపత్రి నిర్మాణం.. నాణ్యతపై నీలినీడలు?

- పనులు వేగంగా సాగుతున్నా ప్రమాణాలపై స్థానికుల సందేహాలు
- మంత్రి ఆదేశించినా మారని పరిస్థితి ఉందంటూ విమర్శలు
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడంటూ ప్రజా సంఘాల ప్రశ్న

ప్రజా వాయిస్ మంథని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంథని మండల కేంద్రంలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకున్నారు. అయితే ఆసుపత్రి నిర్మాణ పనుల వేగంపై కనిపిస్తున్న శ్రద్ధ.. నిర్మాణ నాణ్యత విషయంలోనూ ఉందా? అనే సందేహాలు స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదంటూ స్థానికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రూ.22 కోట్ల ప్రజాధనంతో చేపడుతున్న కీలక మైన ఆసుపత్రి నిర్మాణంపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని వారు కోరుతున్నారు. గతంలోనూ నిర్మాణ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే పనులు చేపట్టాలని, నాసిరకం నిర్మాణాన్ని సహించేది లేదని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అయినప్పటికీ నిర్మాణ నాణ్యతపై స్థానికుల నుంచి సందేహాలు వ్యక్తమవుతుండటం చర్చనీయాంశంగా మారింది. గుత్తేదారు పనితీరు, అధికారుల పర్యవేక్షణ తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా నాణ్యతా లోపాలు నిర్ధారణ కావాల్సి ఉంది.

నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తారా?

ఆసుపత్రి నిర్మాణంలో ఉపయోగిస్తున్న ఇసుక, సిమెంట్, ఇనుము తదితర నిర్మాణ సామగ్రి నాణ్యతను నిపుణులతో పరీక్షించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిర్మాణ నాణ్యతపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆసుపత్రి నిర్మాణంలో ఎలాంటి రాజీకి తావులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మంత్రి ఆదేశాల మేరకు నాణ్యతా ప్రమాణాలు అమలవుతున్నాయా? నిర్మాణ పనులను అధికారులు ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారు? స్థానికులు వ్యక్తం చేస్తున్న అనుమానాలపై ఉన్నతాధికారులు స్పందిస్తారా? అనేది వేచి చూడాలి.



అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కొరడా.. ట్రాక్టర్ సీజ్

- యాదగిరిపల్లి శివారులో ఎస్సై నగేష్ ఆకస్మిక తనిఖీలు
- ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు



ప్రజా వాయిస్ – మిర్యాలగూడ.అక్రమ ఇసుక రవాణాపై మిర్యాలగూడ రూరల్ పోలీసులు చర్యలు చేపట్టారు. నవంబర్ 12, 2026 తెల్లవారుజామున యాదగిరిపల్లి గ్రామ శివారులో ఎస్సై ఉప్పు నగేష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కామేపల్లిగూడెం మూసి నుంచి మిర్యాలగూడ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన గాదె రవి అనే ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై ఉప్పు నగేష్ వెల్లడించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత వ్యక్తులనే బైండోవర్ కూడా చేస్తామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.





ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై అధికారుల ఉక్కుపాదం!

- అక్రమ నిర్మాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటాం ఎమ్మార్వో వెంకటేష్
- అమీన్ పూర్ డివిజన్ పరిధిలో మూడు సర్వే నంబర్లలో అక్రమ కట్టడాల కూల్చివేత

పటాన్ చెరువు ప్రజావాయిస్ అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. అమీన్‌పూర్ పట్టణ పరిధిలోని సర్వే నంబర్లు 991, 630, 1042లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను ఎమ్మార్వో వెంకటేశం ఆధ్వర్యంలో అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టి నట్లు గుర్తించి వాటిని తొలగించే చర్యలు చేపట్టారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎమ్మార్వో వెంకటేశం స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల వివరాలు, సర్వే నంబర్లు పరిశీలించకుండా కొనుగోళ్లు చేయవద్దని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించవద్దని సూచించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు రెవెన్యూ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం ఇబ్బందులకు వ్యతిరేకంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ప్రభుత్వపరంగా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మార్వో వెంకటేష్ హెచ్చరించారు



అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష

- 15 అంశాలపై జడ్పీ సీఈవో శిరీష ఆరా
- ఉపాధి హామీ, జల సంరక్షణ పనుల పురోగతిపై చర్చ
- పంచాయతీ, అంగన్ వాడీ భవనాల నిర్మాణాలపై సమీక్ష
- పారిశుద్ధ్యం, పశువుల నీటి తొట్టెల పనుల పరిశీలన
- పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

ప్రజా వాయిస్, మోతె, నవంబర్ 12:- మండలం లోని పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి పనుల పురోగతిపై జడ్పీ సీఈవో శిరీష ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మోతె మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, మూడు మండలాల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 15 అంశాలపై అధికారులతో చర్చించారు.ఉపాధి హామీ పనులు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్, బోరుబావుల రీఛార్జ్, డ్రైనేజీ , ఫామ్ పాండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక పారిశుద్ధ్య సముదాయాల నిర్మాణ స్థితిని పరిశీలించారు.పశువుల నీటి తొట్టెలు, పశుగ్రాసం పెంపకం, వివో భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు.అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీ ఓ కృష్ణవంశీ, పంచాయతీరాజ్ ఏఈ రంగారావు, ఏపీవో నగేష్, టి ఏ లు శ్రీహరి, ఊమ్లా నాయక్, పాల్గొన్నారు.

ఆ కుర్చీ ఎక్కితే గండమేనా?..



- భైంసా కమిషనర్ల చుట్టూ వివాదాల వలయం!
- మచ్చ లేకుండా బయటపడింది ముగ్గురే..
- మిగతా ఏడుగురిదీ ఒక్కో విషాద గాథ!
- పాలనా వైఫల్యమా? వ్యవస్థాగత లోపమా?
- భైంసా మున్సిపల్ పీఠంపై కమిషనర్ల కంటక ప్రయాణం!

నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి స్థానిక స్వపరిపాలనకు నిలువుటద్దంగా నిలవాల్సిన భైంసా మున్సిపాలిటీ, అధికారులకు మాత్రం ఒక 'కంటక పీఠం'లా మారింది. గడిచిన ఏడేళ్ల (2019 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు) కాలవ్యవధిలో ఈ పురపాలికకు ఏకంగా పది మంది కమిషనర్లు మారగా,అందులో కేవలం ముగ్గురు మాత్రమే ఎలాంటి మరక లేకుండా పదవీకాలాన్ని పూర్తి చేసుకోగలిగారు.మిగిలిన ఏడుగురు అధికారులు ఏదో ఒక రూపంలో తీవ్ర ఒడిదుడుకులు, అవినీతి ఆరోపణలు, క్రమశిక్షణా చర్యలకు గురికావడం పట్టణ పరిపాలనా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది.రాజకీయ ఒత్తిళ్లు, పాలకవర్గంతో సమన్వయ లోపం,లేదా వ్యక్తిగత తప్పిదాలు.కారణమేదైనా భైంసా కమిషనర్ కుర్చీ అధికారులకు అచ్చిరావడం లేదనే చర్చ మేధావి వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఇద్దరు అధికారులు ఏసీబీ వలలో చిక్కడం (ఏ. వెంకటేశ్వర్లు, ఇటీవల జాదవ్ సంతోష్), మరొకరు నియామకాల వివాదంతో సస్పెన్షన్‌కు గురికావడం (ఎంఏ ఆలీమ్) వ్యవస్థలోని పారదర్శకతను ప్రశ్నిస్తోంది.నిధుల మళ్లింపు, విధులకు గైర్హాజరు వంటి కారణాలతో ఒకరిని కలెక్టరేట్‌కు సరెండర్ చేయడం (మామిడిపల్లి లింగయ్య), ఆస్తి మ్యూటేషన్ వివాదంలో మరొకరిపై పోలీసు కేసు నమోదవడం (రాజేష్ కుమార్), కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల వివాదంతో ఇంకొకరు అర్ధాంతరంగా బదిలీ కావడం (వై. నవీన్) ఇక్కడి సున్నితమైన రాజకీయ, పరిపాలనా పరిస్థితులకు అద్దం పడుతోంది. మరో కమిషనర్ (ఎంఏ ఖదీర్) విధుల్లో ఉండగానే అనారోగ్యంతో మరణించడం విషాదకరం. తరచూ మారుతున్న అధికారుల వల్ల పట్టణ అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, సామాన్యులకు పాలన అందని ద్రాక్షగా మారుతోంది.భైంసా మున్సిపాలిటీలో ఏం జరుగుతోంది? రాజకీయ ఒత్తిళ్లు మరియు పాలకవర్గంతో విభేదాలుమున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులు (కౌన్సిలర్లు, చైర్మన్, స్థానిక నేతలు) మరియు అధికారుల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. భైంసాలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు, స్థానిక పనుల కేటాయింపు వంటి విషయాల్లో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంటోంది. ప్రజాప్రతినిధులు చెప్పిన పనులు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కమిషనర్లు చేయలేరు.అలాగని వారి మాట వినకపోతే రాజకీయ ఒత్తిళ్లతో బదిలీ వేటు పడుతోంది (ఉదాహరణకు వై. నవీన్ బదిలీ)కాంట్రాక్టులు మరియు బిల్లుల దందా అవినీతిమున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయడంలో పెద్ద ఎత్తున కమీషన్ల వ్యవహారం నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.బిల్లులు పాస్ చేయడానికి అధికారులు లంచాలు డిమాండ్ చేయడం, కాంట్రాక్టర్లు విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించడం జరుగుతోంది. ఇటీవల ఇన్‌ఛార్జ్ కమిషనర్ జాదవ్ సంతోష్ రూ. 2.63 లక్షల బిల్లు కోసం రూ. 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం, గతంలో వెంకటేశ్వర్లు రూ. 30 వేలు తీసుకుంటూ పట్టుబడటం ఇందుకు నిదర్శనం.భూములు,ఆస్తుల మ్యూటేషన్లలో అక్రమాలు పట్టణంలో ఇళ్ల స్థలాలు, భవన నిర్మాణ అనుమతుల ఆస్తుల యాజమాన్య మార్పిడి విషయంలో తీవ్ర ఒత్తిళ్లు ఉంటాయి.నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం లేదా వివాదాస్పద భూములకు మ్యూటేషన్ చేయడం వల్ల అధికారులు పోలీసు కేసులు (గతంలో రాజేష్ కుమార్‌పై కేసు నమోదైనట్లు), సస్పెన్షన్ల బారిన పడుతున్నారు.ఇన్‌ఛార్జ్ పాలన వల్ల పర్యవేక్షణ లోపం పూర్తిస్థాయి కమిషనర్ ఎక్కువ5 కాలం ఉండకపోవడం వల్ల, ఇతర శాఖల అధికారులకు (సబ్ కలెక్టర్, ఎంపీడీవో, లేదా డీఈఈలకు) 'ఇన్‌ఛార్జ్' బాధ్యతలు అప్పగిస్తున్నారు. వారికి తమ సొంత శాఖ పనులతో పాటు మున్సిపల్ బాధ్యతలు అదనపు భారంగా మారుతున్నాయి. దీనివల్ల ఆఫీసులో కింది స్థాయి సిబ్బందిపై పట్టు తగ్గి, పాలన అస్తవ్యస్తంగా మారుతోంది.నిధుల దుర్వినియోగం & బాధ్యతారాహిత్యంకొందరు అధికారులు పాలకవర్గంతో సంబంధం లేకుండా మున్సిపల్ నిధులను ఇతర ఖాతాలకు మళ్లించడం, విధులకు సరిగ్గా హాజరుకాకపోవడం వంటి కారణాలతో (ఉదాహరణకు మామిడిపల్లి లింగయ్య ఉదంతం) కౌన్సిల్ సభ్యులే ఏకమై అధికారిని కలెక్టర్‌కు సరెండర్ చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇకనైనా అధికారుల తీరు మరి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని స్థానిక నాయకులు ప్రజలు కోరుతున్నారు

షాబాద్ కు ఆదియోగి.. అనంతగిరికి ఎప్పుడో?

- రూ.900 కోట్లతో ఈశా ఫౌండేషన్ భారీ ప్రాజెక్టు ప్రతిపాదన
- అనంతగిరిలోనూ అదే తరహా అభివృద్ధికి అవకాశం!
- పర్యాటక అభివృద్ధితో స్థానిక యువతకు వేలాది ఉద్యోగ, ఉపాధి పొందే అవకాశాలు!
- ఈశా ఫౌండేషన్ వంటి సంస్థలతో ప్రభుత్వం చర్చలు జరపాలని స్థానికుల ఆకాంక్ష



ప్రజావాయిస్/వికారాబాద్ బ్యూరో: తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురాగల భారీ ప్రాజెక్టుపై చర్చ మొదలైంది. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో సుమారు 300 ఎకరాల్లో, రూ.900 కోట్ల పెట్టుబడితో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదియోగి కేంద్రంగా యోగా, ధ్యానం, వెల్‌నెస్ ప్రాజెక్టు ప్రతిపాదన వెలువడింది.ఈ నేపథ్యంలో ప్రకృతి అందాలకు, ప్రశాంత వాతావరణానికి ప్రసిద్ధిగాంచిన వికారాబాద్ జిల్లా అనంతగిరి గుర్తుకొస్తోంది. పచ్చని కొండలు, అటవీ పరిసరాలు, శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం, మూసీ నది జన్మస్థలం వంటి ప్రత్యేకతలు అనంతగిరికి ఉన్నాయి. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం కూడా ఈ ప్రాంతానికి అదనపు అనుకూలత.ఇలాంటి అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక ప్రాజెక్టు అనంతగిరిలో ఏర్పాటై ఉంటే పర్యాటక రంగానికి భారీ ఊతం లభించడంతో పాటు హోటళ్లు, రవాణా, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెంది వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలిగేవి.అయితే అభివృద్ధి పేరుతో అటవీ సంపదకు, పర్యావరణానికి నష్టం కలగకూడదు. అటవీ ప్రాంతాలకు హాని లేకుండా అనువైన ప్రభుత్వ, రెవెన్యూ భూములను గుర్తించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. షాబాద్‌లో ప్రాజెక్టు రావడం స్వాగతించదగిన పరిణామమే. అదే సమయంలో అనంతగిరి సహజ, ఆధ్యాత్మిక ప్రత్యేకతలను అంతర్జాతీయ పర్యాటక స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, పర్యాటక శాఖ ప్రత్యేక చొరవ చూపాలి. ఈశా ఫౌండేషన్ వంటి సంస్థలతో చర్చించి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తే అనంతగిరి ప్రపంచ పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం సంపాదించగలదు.షాబాద్‌కు ప్రాజెక్టు రావడం సంతోషమే.. మరి అనంతగిరికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే అవకాశం ఎప్పుడు? అని అందరి ప్రశ్న.



మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లుల నిర్వహణకు సహకరిస్తాం!

- రైస్ మిల్లులను లీజుకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.
- 67 శాతం, 68 శాతం ఓటీఆర్ నిబంధనలపై మిల్లర్ల అభ్యంతరాలు
- ప్రభుత్వానికి సహకరించేందుకు సిద్ధమంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించాలనే ప్రభుత్వ ఆలోచనకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తమ మద్దతు తెలిపింది. ఈ మేరకు కొన్ని రైస్ మిల్లులను ప్రభుత్వానికి లీజు ప్రాతిపదికన అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అసోసియేషన్ తన లేఖ ద్వారా వెల్లడించింది.అయితే ప్రభుత్వం నిర్దేశించిన ముడి బియ్యానికి 67 శాతం, ఉప్పుడు బియ్యానికి 68 శాతం అవుట్ టర్న్ రేషియో (ఓ టి ఆర్) సాధించడం ప్రస్తుత ధాన్యం నాణ్యత, నిల్వ పరిస్థితులు, ఇతర సాంకేతిక కారణాల నేపథ్యంలో ఆచరణలో కష్టతర రంగా మారుతోందని మిల్లర్లు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుత ధాన్యం పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్దేశిత నిబంధనలను అమలు చేయడం వల్ల రైస్ మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అసోసియేషన్ పేర్కొంది.ప్రభుత్వానికి సహకరించాలనే ఉద్దేశంతోనే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మిల్లుల నిర్వహణకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రస్తుత ధాన్యం పరిస్థితులను పరిశీలించి, మిల్లర్లు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించి న్యాయమైన పరిష్కారం చూపాలని అసోసియేషన్ కోరింది.మహిళా సంఘాలకు రైస్ మిల్లుల నిర్వహణ బాధ్యతలు అప్పగించే ప్రక్రియలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? మిల్లర్ల అభ్యంతరాలపై స్పందిస్తుందా? అనేది వేచి చూడాలి.

దిందాలో హృదయవిదారకం..
కుక్కల దాడిలో పసిపాప మృతి!

- గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన అప్పుడే పుట్టిన శిశువు
- గోలక్ష్మి సమీపంలోని నిర్జన ప్రాంతంలో ఘటన
- కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూత
- పసిపాపను వదిలివెళ్లింది ఎవరనే దానిపై మిస్టరీ
- ఘటనపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తుల డిమాండ్



ప్రజా వాయిస్.. కొమురం భీం ఆసిఫాబాద్.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల పరిధిలోని దిందా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన అప్పుడే పుట్టిన పసిపాప కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయింది. ఈ హృదయ విదారక ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.స్థానికుల సమాచారం ప్రకారం.. గ్రామంలోని గోలక్షి సమీపంలో పసిపాపను గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లారు. కాగా, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బహిర్భూమికి వెళ్లిన సమయంలో కుక్కలు పసిపాపపై దాడి చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడికి చేరుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. కుక్కల దాడిలో పాప కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు పేర్కొన్నారు.అయితే అప్పుడే పుట్టిన పసిపాపను నిర్జన ప్రాంతంలో వదిలివెళ్లింది ఎవరు.. ఏ పరిస్థితుల్లో ఆ చిన్నారిని అక్కడ వదిలేశారు.. అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. కన్నుమూసిన పసిపాపను చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, పసిపాపను అక్కడ వదిలివెళ్లిన వ్యక్తులను గుర్తించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజావాయిస్ కథనంతో కదిలిన అధికారులు

- అక్రమ పైప్ లైన్ పై ఆర్ అండ్ బీ అధికారుల కొరడా!
- ప్రధాన రహదారి స్థలంలో ఏర్పాటు చేసిన పైప్ లైన్ తొలగింపు
- రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 50 ఫీట్లు వదలాల్సిందే
- అరక ఇన్ ఫ్రాకు హెచ్చరికలు జారీ చేసిన అధికార యంత్రాంగం
- కలం జులిపించిన "ప్రజావాయిస్" కు ప్రజల నుండి ప్రశంసల జల్లు



ప్రజావాయిస్ /వికారాబాద్ బ్యూరో:వికారాబాద్ మండలంసిద్దులూరు గ్రామ రెవెన్యూ పరిధిలో అరక ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన 100 ఫీట్ల ప్రధాన రహదారి స్థలంలో అక్రమంగా భారీ సిమెంట్ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రజావాయిస్ ప్రచురించిన కథనానికి సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. రహదారి స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌ను తొలగించాలని అరక ఇన్‌ఫ్రా ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేయడమే గాక అక్రమ నిర్మాణంపై కొరడా ఝళిపిస్తు ప్రజావాయిస్ కథనంతో అధికారులు కదిలారు.100 ఫీట్ల రహదారిపై భారీ పైప్‌లైన్ ఏర్పాటు, గతంలో రోడ్డుకు ఇరువైపులా వృక్షాల తొలగింపు తదితర అంశాలపై గ్రామస్తుల ఆందోళనను ప్రజావాయిస్ వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ కథనంపై స్పందించిన ఆర్‌అండ్‌బీ అధికారులు క్షేత్రస్థాయి నిబంధనల ప్రకారం చర్యలకు ఉపక్రమించారు.

రోడ్డు మధ్య నుంచి 50 ఫీట్లు వదలాల్సిందే!

ప్రధాన రహదారి మధ్య భాగం నుంచి సరిగ్గా 50 ఫీట్ల స్థలాన్ని వదిలి నిర్మాణాలు చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు. రహదారి స్థలాన్ని ఆక్రమించే విధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అరక ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు సూచించారు.ప్రజా రహదారుల పరిరక్షణ, నిబంధనల అమలులో అధికారులు తీసుకున్న ఈ స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై ప్రజావాయిస్ దినపత్రిక అలుపెరుగని పోరాటం చేస్తుండటం పట్ల ప్రజల నుండి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి.

పారుదల లేని మురుగు.. ప్రజలకు దుర్గతి.!

- ఆర్లగూడెం ఐదో వార్డులో అధ్వానంగా పారిశుద్ధ్యం
- పూడికతో నిండిన కాలువలు.. నిలిచిపోయిన మురుగునీరు
- దుర్వాసన, దోమలతో కాలనీ వాసుల అవస్థలు
- పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- సమస్యను ప్రశ్నిస్తే ఇబ్బందులు పెడుతున్నారంటూ స్థానికుల ఆరోపణ



ప్రజా వాయిస్, చిలుకూరు: చిలుకూరు మండలం ఆర్లగూడెం గ్రామంలోని ఐదో వార్డులో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా మారింది. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో మురుగు నీరు ముందుకు వెళ్లక ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. ఫలితంగా దుర్వాసన వెదజల్లుతూ, దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

విన్నవించినా స్పందన కరవు

కాలువల సమస్యను పలుమార్లు గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌తో పాటు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వార్డువాసులు చెబుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న పారిశుద్ధ్య సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. మురుగు కాలువల్లో పూడిక తొలగించి, నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.



వేములపల్లి మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సమీక్ష

- అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో చర్చ
- 45 రోజుల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



ప్రజా వాయిస్ : వేములపల్లి వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సంస్థల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (BLR), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, స్థానిక సంస్థల బలోపేతం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా 45 రోజుల పాటు నిర్వహిస్తున్న సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు, వాటి అమలు తీరుపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.మండల అభివృద్ధి, గ్రామాల ప్రగతి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూముల సంరక్షణతోనే సుస్థిర వ్యవసాయం సాధ్యం

- భూసార పరిరక్షణ ప్రతి రైతు బాధ్యత
- రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలి
- ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవాలి
- తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు
- భేత్ బచావో అభియాన్ లో రైతులకు అవగాహన
- వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు.



ప్రజా వాయిస్ బయ్యారం..వ్యవసాయానికి భూమి ప్రధాన వనరని, సాగు భూముల సంరక్షణతోనే భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. భూసారాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యతగా గుర్తించాలని, అధిక మోతాదులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. బయ్యారం మండలం కొత్తపేట క్లస్టర్ పరిధిలోని సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో భేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సాగు భూముల సంరక్షణ, భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి సపావత్ సరస్వతి రామదాసు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన అజ్మీరా శ్రీనివాసరావు రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, రానున్న రోజుల్లో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు. తమ ప్రాంతంలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఇతర ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.అలాగే పంట మార్పిడి విధానాన్ని పాటించడం, అంతర పంటలు సాగు చేయడం, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా నేలలో సారాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే ఇప్పటి నుంచే భూసార పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ

అనంతరం అదే గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం (నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్)లో భాగంగా రైతులు, సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే వివిధ రకాల సహజ ఉత్పత్తులు, వాటి తయారీ విధానాలు, అవసరమైన ముడి పదార్థాలు, వినియోగించే పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరించారు. రైతులు తమ ఇళ్లలోనే అందుబాటులో ఉన్న సహజ వనరులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చని, వాటిని పంటల సాగులో వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ ఉప సర్పంచ్ చుంచు మమత, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

కొత్వాల్‌గూడలో రూ.200 కోట్ల ప్రభుత్వ భూములపై కబ్జా యత్నం

- సర్వే నంబర్లు 626/1, 605లో ఆక్రమణలకు ప్రయత్నాలు
- అధికారులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

ప్రజావాయిస్||శంషాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలోని కొత్వాల్‌గూడ 119వ డివిజన్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణ యత్నాలు కలకలం రేపుతున్నాయి.సర్వే నంబర్లు 626/1,605లో ఉన్న ప్రభుత్వ,హెచ్ఎండీవీ భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.ఈ భూముల విలువ సుమారు రూ.200 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.ఈ విషయంపై బీఆర్ఎస్ 119వ డివిజన్ అధ్యక్షుడు కొనమొళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ,శంషాబాద్ తహసీల్దార్,లకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే కొంత ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, మిగిలిన భూమిని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ చేపట్టి, ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే ఆక్రమణకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు మిగిలిన ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, జయసింహ,పరంధాములు, రాజేందర్,మురళి గౌడ్, హనుమంతు ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల రమేష్,దర్శన్ గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



న్యాయస్థానం ఎదురుగానే డొమెస్టిక్ గ్యాస్ వినియోగం!

- భువనగిరిలో అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
- వైన్స్ పక్కన ఉండే ఫుడ్ కోడ్ .. టిఫిన్ సెంటర్లలోనూ గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ఆరోపణలు!
- తనిఖీలు చేపట్టని సంబంధిత శాఖల అధికారులు?



ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో వాణిజ్య అవసరాల కోసం నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్లు, ఫుడ్ కోర్టుల్లో గృహ అవసరాల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా న్యాయస్థానాల భవన సముదాయం ఎదురుగానే ఉన్న ఓ టిఫిన్ సెంటర్‌లో గ్యాస్ సిలిండర్‌ను వంటకు వినియోగిస్తున్న దృశ్యాలు కనిపించడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే భువనగిరి పట్టణంలోని వైన్స్ పక్కన ఏర్పాటు చేసిన పలు ఫుడ్ కోర్టుల్లోనూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగించాల్సి ఉండగా, గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా ప్రజలు, న్యాయవాదులు, వివిధ పనుల నిమిత్తం కోర్టుకు వచ్చే వారు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితులు కనిపిస్తుండటంతో సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఒకవైపు వాణిజ్య గ్యాస్ వినియోగంపై నిబంధనలు ఉండగా, మరోవైపు పట్టణంలో ఫుడ్ కోర్టులు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.సంబంధిత అధికారులకు ప్రజల ప్రశ్నలు:డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిపై తనిఖీలు ఎప్పుడు?పౌరసరఫరాల శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు?ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫుడ్ కోర్టుల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యతను పరిశీలిస్తున్నారా?గ్యాస్ సిలిండర్ల భద్రతపై సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహిస్తున్నాయా?జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి భువనగిరి పట్టణంలోని టిఫిన్ సెంటర్లు, వైన్స్ పక్కన ఉన్న ఫుడ్ కోర్టులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక అక్రమ వినియోగం ఆరోపణలు యథావిధిగా కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

నియోజకవర్గంలో కనిపించిన ఎమ్మెల్సీ పోరు!

- ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నం!
- అధికార పార్టీ ప్రచారంలో వెనకడుగు!?
- ఎమ్మెల్సీగా నిలబడిన అభ్యర్థుల్లో అలజడలు
- ఓటర్ల నమోదు కార్యక్రమం లో స్పీడ్ పెంచిన కారు జోరు!
- అభ్యర్థుల ఎంపికలో నాయకుల అసంతృప్తి నా?
- జిల్లా నాయకత్వం వెనకడుగు వేసిందంటూ ప్రచారం జోరు



ప్రజా వాయిస్ అశ్వారావుపేట తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో అధికార పార్టీ ప్రజాపక్ష పార్టీ ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రారంభించాయని చెప్పుకోవచ్చు. కొన్ని జాతీయ ప్రాంతీయ పార్టీలు ఇప్పటికే స్వచ్ఛందంగా నమోదు కేంద్రాలను ప్రారంభించి ఓటర్ల జాబితాకు సిద్ధపడి ఉచిత నమోదు కార్యక్రమాలను సైతం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. అటువంటి సందర్భంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో అసంతృప్తిగా ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజా పక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం ఓటర్ల జాబితాలను సిద్ధం చేసుకుని తమ అభ్యర్థులు గెలిపించుకునేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి అభ్యర్థులను సైతం నియోజకవర్గంలో పర్యటించేందుకు అనుకూల వాతావరణాన్ని సైతం ఏర్పాటు చేయటం నియోజకవర్గం లో సంచలనమే! అంతేకాకుండా ఆధార పార్టీ వంటి ప్రధాన పార్టీ అభ్యర్థుల సైతం తమ అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసుకుని చాప కింద నీరు లాగా ప్రవహించి ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నం అయిపోతున్నారు. అధికార పార్టీ మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తూ నాయకులు తమ సొంత పనుల్లో బిజీ బిజీగా ఉంటూ వారి పనులు చూసుకోవడమే తప్ప ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకునే పరిస్థితి కనిపించడం లేదని అంతేకాకుండా ప్రధాన నాయకులకు అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిపై అసంతృప్తిగా ఉన్నట్లు అందువల్లనే ప్రధాన నాయకులు సైతం ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు అంతేకాకుండా మండల గ్రామస్థాయి నాయకులకు అట్టి సమాచారాన్ని చేరవేసి నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అటువంటి ఎన్నికలు వరంగల్ ఖమ్మం నల్గొండ వంటి నగరాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇటువంటి కార్యక్రమంలో ఆధార పార్టీ మరియు అధికార పార్టీ తో పాటు బిఆర్ఎస్ పార్టీ లు కాకుండా స్వతంత్ర అభ్యర్థుల సైతం ఇప్పటికే సోషల్ మీడియాలో బాగా జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కానీ అన్ని పార్టీల కంటే ప్రధాన పార్టీ అయినా అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి స్థానిక నాయకులు సైతం ప్రచారాలు లేకుండానే గెలుస్తామన్న భీమా వ్యక్తం చేయడం నియోజకవర్గం లో ఒక సంచలనమే! అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపరెడ్డి పల్లి. వంటి మండలాలలో ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థి అయిన అనుగుల రాకేష్ రెడ్డి నియోజకవర్గంలోని పర్యటించి తన ఉనికిని చాటుకోవడం జరిగింది. అలాగే అధికార పార్టీ నాయకులైన సర్వోత్తమ రెడ్డి నియమించటం అట్టి వారిపై ప్రచారం చేయటంలో అధికార పార్టీ నాయకులు వెనకంచిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి తరపున నిలబడ్డ తీన్మార్ మల్లన్న (అలియాస్ చింతపండు నవీన్) పక్షాన పని చేయలేదని అందువల్లనే కొంత ఓటు బ్యాంకు కోల్పోయే పరిస్థితి వచ్చిందని దీనివల్ల అభ్యర్థి తీవ్రంగా మనస్తాపకు గురి అవ్వటం జరిగినట్లు విశ్లేషకులు సైతం తీవ్రంగా విమర్శించారు. క అదే విధానం నేడు నడిచే పరిస్థితి కనిపిస్తుందని విశ్వసనీయ సమాచారాలు. ఏది ఏమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటమి ఒక ఉత్కంఠ భరతమే! ఇదిలా ఉంటే ఎన్నికల సమయం కమిషనర్ నియమించలేదని భీమా వ్యక్తం చేయటం కూడా కొసమెరుపే!



విధుల నిర్వహణలో నిజాయితీగా పోలీసులు

- వాలెట్ నిఅందించిన ట్రాఫిక్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సంపత్ లు
- ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి ఎస్.ఐ రవి అభినందనలు

ప్రజా వాయిస్, హుజురాబాద్ (నవంబర్ 12): విధి నిర్వహణలో నిజాయితీకి, మానవత్వానికి పోలీసులు మారుపేరుగా నిలవాలని చెప్పే ఘటన హుజురాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. రోడ్డుపై దొరికిన పర్స్‌ను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, అందులోని నగదు, వ్యక్తిగత కార్డులతో సహా యజమానికి సురక్షితంగా అందజేసి ట్రాఫిక్ పోలీసులు తమ నిజాయితీని చాటుకున్నారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎం.డి. అంకుశావలి తన పర్స్‌ను పోగొట్టుకున్నారు. అదే సమయంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుళ్లు హెచ్‌జీ శ్రీనివాస్, హెచ్‌జీ సంపత్‌లకు ఆ పర్స్ లభించింది. వెంటనే వారు బాధ్యతాయుతంగా స్పందించి పర్స్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎస్ఐ రవి ఆధ్వర్యంలో పర్స్‌లోని వ్యక్తిగత కార్డులు, నగదును పరిశీలించి యజమాని ఎం.డి. అంకుశావలికి తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సంపత్‌ల నిజాయితీ, నిబద్ధత, మానవతా దృక్పథాన్ని ఎస్ఐ రవి అభినందించారు. ప్రజల రక్షణతో పాటు ప్రజల ఆస్తులకు భరోసా కల్పించడంలోనూ పోలీసులు ముందుంటారనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది. విధి నిర్వహణలో ఇలాంటి ఆదర్శప్రాయమైన ప్రవర్తన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల మరింత నమ్మకాన్ని పెంపొందిస్తుందని పలువురు ప్రశంసించారు.

అభివృద్ధి మంత్రమా? ప్రకృతికి మరణ శాసనమా?

- శాతవాహన యూనివర్సిటీలో చెట్ల నరికివేతపై విద్యార్థుల సమర శంఖం
- బట్టబయలైన కాంట్రాక్టర్ అక్రమాల పుట్ట
- వన్యప్రాణులు పక్షుల అవసాల విధ్వంసం
- జవాబుదారీతనాన్ని దాటవేస్తున్న వర్సిటీ అధికారులు
- కోట్ల రూపాయల ఫండ్ ఎవ్వరి జేబుల్లోకి పోతుంది







ప్రజా వాయిస్, కరీంనగర్ (నవంబర్ 12):: అక్షరాలు దిద్దించే విద్యాలయం కాస్తా. అక్రమ తవ్వకాలు, వృక్ష సంహారానికి నిలయంగా మారుతోందా? విజ్ఞానాన్ని పంచాల్సిన శాతవాహన విశ్వవిద్యాలయం పచ్చదనాన్ని కొల్లగొడుతూ జీవవైవిధ్యాన్ని బలితీసుకుంటోందా? సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి 2 కోట్లు మట్టికి ఫండ్ కేటాయించినవి ఎవ్వరికీ జేబులోకంటూ.? ప్రస్తుతం యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. అభివృద్ధి అనే ఊహాజనిత ముసుగులో జరుగుతున్న ప్రకృతి విధ్వంసంపై విద్యార్థి లోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ విశ్వవిద్యాలయ అధికారుల తీరును తీవ్రంగా నిలదీసింది.

బట్టబయలైన అక్రమాల పుట్ట...!

కామర్స్, ఆర్ట్స్, లా, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు సంయుక్తంగా చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల ఆగడాలు బట్టబయలయ్యాయి. యూనివర్సిటీ ప్రాంగణంలో సుమారు 2 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, 10 అడుగుల లోతు వరకు అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాంగణంలో సుమారు 200కు పైగా భారీ చెట్లను నేలమట్టం చేయడమే కాకుండా, మరో 500 చెట్లను ప్రోక్లెయిన్లు (జే సి బి), బుల్డోజర్లతో వేళ్లతో సహా పెకిలించి వేయడం పర్యావరణ ప్రేమికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కేవలం చెట్లను నరికివేయడమే కాకుండా, వాటిని అక్రమంగా మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే సంచలన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యాలయ ఆస్తులను కాపాడాల్సిన వారే ఈ దందాకు బాటలు పరిచారా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పక్షులు-వన్యప్రాణుల ఆవాసాల విధ్వంసం..

ఒకప్పుడు నెమళ్లు, కుందేళ్లు, పలు రకాల అరుదైన పక్షులు, సరీసృపాలకు సురక్షిత నిలయంగా ఉన్న ఈ ఆవరణం, ఇప్పుడు నివాసం కోల్పోయిన ప్రాణుల రోదనలతో అల్లకల్లోలంగా మారింది. పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన విశ్వవిద్యాలయ యాజమాన్యం, జీవవైవిధ్యాన్ని బుల్డోజర్ కింద తొక్కించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట.యూనివర్సిటీ అభివృద్ధికి విద్యార్థులు వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో జరిగే దోపిడీని, పర్యావరణ విధ్వంసాన్ని సహించేది లేదని విద్యార్థి నాయకులు కరికె మహేష్ (ఎస్ యు జే ఏ సి చైర్మన్), కేశవ్ (ఎస్ యు ప్రెసిడెంట్) స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం అంటే కేవలం సిమెంట్ కాంక్రీట్ భవనాలు కాదు. పచ్చటి ప్రకృతి మధ్య పెరిగే విజ్ఞాన భాండాగారం. చెట్లను నరికి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న అధికారుల, కాంట్రాక్టర్ల కుమ్మక్కుపై తక్షణమే చట్టపరమైన విచారణ జరగాల్సిందేనని అంటున్నారు.

శాతవాహన యునివర్సిటీ విద్యార్థుల ప్రధాన డిమాండ్లు..

అక్రమ మట్టి తవ్వకాలు, చెట్ల నరికివేత పనులను వర్సిటీ యాజమాన్యం తక్షణమే ఆపివేయాలి. నరికివేసిన చెట్ల సంఖ్య, వాటి విక్రయాల ద్వారా చేతులు మారిన సొమ్ముపై సమగ్ర విచారణ జరిపించాలి.ఈ విధ్వంసానికి బాధ్యులైన అధికారులపై, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.నరికివేసిన ప్రతి చెట్టుకు పరిహారంగా స్థానిక జాతుల మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను యాజమాన్యమే చేపట్టాలి. ప్రాంగణంలో మిగిలివున్న జీవవైవిధ్యాన్ని, వన్యప్రాణుల సహజ ఆవాసాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు ప్రకటించాలని,యూనివర్సిటీ యాజమాన్యం తక్షణమే స్పందించి అక్రమాలకు తెరదించకపోతే, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యునివర్సిటీల విద్యార్థులను, మేధావులను,తల్లిదండ్రులను, కరీంనగర్ జిల్లా ప్రజానీకాన్ని ఏకం చేసి న్యాయం పోరాటం చేస్తామని వర్సిటీ విద్యార్థి లోకం స్పష్టం చేసింది.

చెరువులో విష రసాయనాలు.!

- డీవీఆర్ కెమికల్ కంపెనీని మూసివేయాలి
- కాలుష్యంతో చేపలు, పశుపక్ష్యాదులు మృతి
- సమీపంలోని విద్యార్థుల ఆరోగ్యానికీ ముప్పు
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు
- తహసీల్దార్ కు సీపీఎం నేతల ఫిర్యాదు



ప్రజా వాయిస్ / బొమ్మలరామారం: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగాపూర్‌లోని డీవీఆర్ ఫార్మా కెమికల్ కంపెనీని వెంటనే మూసివేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. కంపెనీ వ్యర్థ రసాయనాలతో గ్రామ చెరువు కలుషిత మవుతోందని, గతంలో చేపలు, కలుషిత నీరు తాగిన పశువులు, పక్షులు మృత్యువాత పడ్డాయని ఆరోపించారు. కంపెనీ దుర్వాసనతో గ్రామస్తులు, సమీపంలోని డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా, పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు నీటి నమూనాలు పరీక్షించి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, కాలుష్యం నిర్ధారణ అయితే కంపెనీని మూసివేయాలని కోరుతూ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశెట్టి సత్యనారాయణ, రమేష్, నరేష్, యాదయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నాలుగేళ్లుగా కుల బహిష్కరణ.. బాధితులకు న్యాయం ఎప్పుడు?

- విచారణలకే పరిమితమైన వ్యవహారం.. కానరాని పోలీసు కళాబృందం
- పోలీస్ స్టేషన్ లో రాజీ కుదిరినా మళ్లీ కుల పంచాయతీ ఎందుకు?
- 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తిపైనా దాడి జరిగిందని ఆరోపణలు
- బాధితులపైనే మరో కేసు నమోదు చేశారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు



ప్రజా వాయిస్ (గొల్లపల్లి) అంతర్గాం అభివృద్ధి చెందుతున్న సమాజంలోనూ కుల వివక్ష, కుల బహిష్కరణ వంటి సామాజిక దురాచారాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నక్క కొమురయ్య కుటుంబం గత నాలుగేళ్లుగా కుల బహిష్కరణకు గురవుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, అశుభకార్యాలు, గ్రామ వేడుకలు, దేవుళ్ల కొలుపులు.. ఇలా ఏ సామాజిక కార్యక్రమానికీ తమ కుటుంబాన్ని ఆహ్వానించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు. ఒక గొర్రెకు సంబంధించిన వివాదం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లగా, అక్కడ ఇరువర్గాల మధ్య రాజీ కుదిరినట్లు బాధితులు చెబుతున్నారు. అయినప్పటికీ కుల పెద్దమనుషులు మళ్లీ కుల పంచాయతీ నిర్వహించాలని పట్టుబట్టినట్లు ఆరోపిస్తున్నారు. కుల కట్టుబాటు పేరుతో రూ.3 వేల జరిమానా చెల్లించాలని కొమురయ్యపై ఒత్తిడి తెచ్చినట్లు పేర్కొంటున్నారు. చట్టబద్ధమైన మార్గంలోనే సమస్యను పరిష్కరించుకుంటామని, చట్టబద్ధత లేని కుల పంచాయతీకి హాజరుకాబోమని చెప్పడంతో తమ కుటుంబాన్ని కుల బహిష్కరణకు గురిచేశారని బాధితుల వాదన. కుల బహిష్కరణ కారణంగా తమ కుటుంబ సభ్యులను గ్రామంలోని సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉంచుతున్నారని బాధితులు చెబుతున్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, అశుభకార్యాలు, గ్రామ వేడుకలు, దేవుళ్ల కొలుపులకు సైతం ఆహ్వానాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక కుటుంబాన్ని ఏళ్ల తరబడి సామాజిక జీవితానికి దూరం పెట్టే పరిస్థితిపై సంబంధిత అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

అంగవైకల్యం ఉన్న సమ్మయ్యపైనా దాడి జరిగిందా?

కొమురయ్య చిన్న కుమారుడు నక్క సమ్మయ్యకు 90 శాతం అంగవైకల్యం ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఉద్దెర ఇవ్వలేదనే కారణంతో ఓ వ్యక్తి తనపై దాడి చేసి, కులం పేరుతో దుర్భాషలాడినట్లు సమ్మయ్య ఆరోపించినట్లు బాధితులు వెల్లడిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఎస్సై సమక్షంలో రాజీ కుదిరినట్లు పేర్కొంటున్నారు. అంగవైకల్యం ఉన్న వ్యక్తిపై దాడి జరిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

బీఆర్ఎస్ సానుభూతిపరులంటూ వ్యాఖ్యలు చేశారా?

సమస్యపై పోలీసులను పలుమార్లు ఆశ్రయించినా తగిన స్పందన లభించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. తాము బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతిపక్ష నాయకుల మంటూ ఎస్సై పలుమార్లు వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. ఫిర్యాదుదారుల రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా, ప్రతి పౌరుడి ఫిర్యాదుపై చట్టప్రకారం స్పందించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. బాధితుల ఆరోపణలపై పోలీసు ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. స్థానిక పోలీసుల నుంచి స్పందన లేదని భావించిన బాధితులు కలెక్టర్‌ను ఆశ్రయించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, అనంతరం తహసీల్దార్ స్థాయిలో విచారణకు ఆదేశాలు జారీ అయినట్లు బాధితులు చెబుతున్నారు. మరోవైపు కుల బహిష్కరణకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదైనట్లు పేర్కొంటున్నారు. స్థానికంగా పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన రాకపోవడం, ఉన్నతాధికారుల జోక్యం తర్వాతే కేసు నమోదు కావడం పోలీసుల స్పందనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఫిర్యాదు చేసిన బాధితులపైనే మరో కేసా?

కుల బహిష్కరణకు గురైన కుటుంబ సభ్యులు దుర్భాషలాడారనే ఆరోపణతో వారిపైనే ఎస్సై మరో కేసు నమోదు చేసినట్లు బాధితులు చెబుతున్నారు. ఈ కేసు నమోదు అక్రమమని పేర్కొంటూ మానవ హక్కుల కమిషన్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడిస్తున్నారు. ఒకవైపు కుల బహిష్కరణపై న్యాయం కోరుతూ ఫిర్యాదు చేసిన కుటుంబంపైనే మరో కేసు నమోదైందన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ రెండు వ్యవహారాలపైనా నిష్పక్షపాతంగా విచారణ జరగాల్సి ఉంది. ఏసీపీ, ఆర్డీవో, తహసీల్దార్, ఎస్సై సమక్షంలో గ్రామంలో విచారణ నిర్వహించి, ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని సంబంధితులకు సూచించినట్లు బాధితులు చెబుతున్నారు. అయినప్పటికీ తమ కుటుంబంపై సామాజిక బహిష్కరణ కొనసాగుతోందని మరోసారి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంటున్నారు. దీంతో కలెక్టర్ మళ్లీ ఆర్డీవోకు, ఆర్డీవో నుంచి తహసీల్దార్‌కు విచారణ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్నప్పటికీ విచారణ నివేదిక వెల్లడించలేదని, తదుపరి చర్యలపై స్పష్టత లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుల వివక్ష, కుల బహిష్కరణ వంటి సామాజిక దురాచారాలపై గ్రామీణ ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పోలీసు కళాబృందాల ద్వారా పాటలు, నాటికలు, జానపద కళారూపాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చు. అయితే గొల్లపల్లిలో నాలుగేళ్లుగా కుల బహిష్కరణ కొనసాగుతోందన్న ఆరోపణలు ఉన్నప్పటికీ, పోలీసు కళాబృందం గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పోలీసు శాఖ ఎలాంటి చర్యలు చేపట్టిందో వెల్లడించాల్సిన అవసరం ఉంది. నాలుగేళ్లుగా ఒక కుటుంబం సామాజిక బహిష్కరణ ఎదుర్కొంటోందన్న ఆరోపణలు, పలుమార్లు ఫిర్యాదులు, అధికారుల విచారణలు, కేసుల నమోదు జరిగినా సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్న అధికారులు విచారణ నివేదికను ఎప్పుడు వెల్లడిస్తారు? కుల బహిష్కరణకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? బాధిత కుటుంబానికి సామాజిక న్యాయం ఎప్పుడు అందుతుంది? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి చట్టప్రకారం న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



అయ్యప్ప జ్యువెల్ షాప్ పేరుతో వినియోగదారులను మోసం చేసిన రంగు రాము అరెస్ట్

- నగల తయారీ, మరమ్మతుల పేరుతో కస్టమర్ల బంగారం, నగదు స్వాహా
- వ్యసనాలకు బానిసై సొంత అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టి డబ్బులు వినియోగం
- బోథ్ బస్ స్టాప్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బోథ్ సీఐ డి. సాయినాథ్

ప్రజా వాయిస్ / బోథ్ నియోజకవర్గం బోథ్ పట్టణంలో గతంలో అయ్యప్ప జ్యువెల్ షాప్ నిర్వహించిన రంగు రాము (45) R/o బోథ్, వినియోగదారులను మోసం చేసిన కేసులో బోథ్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు తన వద్దకు నగలు తయారు చేయించుకోవడానికి, మరమ్మతులు చేయించుకోవడానికి వచ్చే కస్టమర్ల నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద నుండి బంగారం, నగదు తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై, సొంత అవసరాల కోసం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ, డబ్బులు లేకపోవడంతో కస్టమర్లను మోసం చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో భారతి సమత W/O సందీప్ కుమార్ వద్ద బంగారు గొలుసు తయారు చేస్తానని రూ.45,000 తీసుకొని గొలుసు, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. ముస్తాక్ అహ్మద్ షేక్ S/O షేక్ అస్మత్ వద్ద 9 గ్రాముల బంగారం, రూ.15,050 తీసుకొని రెండు జతల కమ్మలు తయారు చేసి ఇస్తానని మోసం చేశాడు (Cr.No.277/2026). అలాగే మల్లారపు విజయ W/O బ్రహ్మయ్య వద్ద 3 గ్రాముల బంగారు కమ్మలు మరమ్మతుల కోసం తీసుకొని తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు (Cr.No.278/2026). ఇలా మరికొంత మంది కస్టమర్లను కూడా మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. కస్టమర్ల నుండి తీసుకున్న బంగారు నగలను బోథ్ పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో సుమారు 10 గ్రాముల బంగారు గొలుసు, 6 కమ్మలను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును కూడా తన సొంత అవసరాల కోసం వినియోగించుకున్నాడు. అనంతరం పోలీసులకు పట్టుబడతాననే భయంతో బోథ్ నుండి హైదరాబాద్‌కు పారిపోయాడు. ఈ రోజు తిరిగి బోథ్‌కు వచ్చిన సమయంలో బోథ్ బస్ స్టాప్ వద్ద పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడి వద్ద నుండి ఒప్పో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ సీఐ డి. సాయినాథ్ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన బంగారు నగలను అప్పగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నమ్మకాన్ని ఆసరాగా చేసుకొని మోసాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రి కోసం బీజేపీ మహాధర్నా

ఆసుపత్రి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ పాదయాత్ర

తక్షణమే వైద్యులు, సిబ్బంది, సదుపాయాలు కల్పించాలని డిమాండ్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు ఆధ్వర్యంలో నిరసన

ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ స్వాతి అనూప్ రావు



ప్రజా వాయిస్, కోరుట్ల:

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో 100 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరించాలని, అందుకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది, సదుపాయాలను వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు ఆధ్వర్యంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వాతి అనూప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 100 పడకలకు అనుగుణంగా స్పెషలిస్ట్ వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బందిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. అత్యాధునిక వైద్య పరికరాలు, మందులు, అత్యవసర చికిత్స సదుపాయాలు అందుబాటులోకి తెచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, గుంటుక సదాశివ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తిల తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, ఎండోమెంట్ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్, ఇందూరి తిరుమల వాసు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఎంపీడీవో శ్రీపతి బాపురావు.

టేకుమట్ల గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజా వాయిస్ జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్మండలములోని గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీపతి బాపురావు సూచించారు. ఈ మేరకు బుధవారం టేకుమట్ల గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో భాగంగా నిర్మాణంలో ఉన్న వి.ఓ. బిల్డింగ్‌ను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వి.బి.జి.ఆర్.ఎ.ఎం.-జి. పథకంలో లేబర్ మొబిలైజేషన్‌ను పెంచడంతో పాటు, డ్రెయిన్ సైడ్ సోక్‌పిట్ నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి, చిన్నారులకు అందుతున్న సేవలు, కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావుతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్‌తో యాసంగికి నీటి గండం

వరి సాగు వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు

రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాలి

వ్యవసాయ అధికారి మాధవ్‌రెడ్డి



ప్రజా వాయిస్: గుర్రంపోడు మండలం

నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం లో రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని గుర్రంపోడు మండల వ్యవసాయ అధికారి మాధవ్‌రెడ్డి సూచించారు. నీటి కొరత, భూగర్భ జలాల క్షీణత ముప్పును దృష్టిలో ఉంచుకొని ఈ యాసంగిలో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గుర్రంపోడు, బొల్లారం గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావం, రాబోయే యాసంగి పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏవో మాధవ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకొని వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, దీని ప్రభావం సాగునీటి లభ్యతపై పడే ప్రమాదం ఉందని వివరించారు.రైతులు ప్రస్తుత పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలన్నారు. నేల స్వభావం, భూమిలో తేమ, నీటి లభ్యత, స్థానిక వాతావరణ పరిస్థితులను పరిశీలించి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.వరి పంటకు అధికంగా నీరు అవసరమయ్యే నేపథ్యంలో నీటి పొదుపునకు ప్రాధాన్యతనిస్తూ ఆరుతడి పంటలైన శనగ, పెసర, మినుము, జొన్న తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. నీటి పొదుపు పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవ్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నేతాజీ, గ్రామస్థాయి అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

భూనిర్వాసుల సమస్యలను ముఖ్యమంత్రి పరిష్కరించాలి

- సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనపై నిర్వాసితుల ఎన్నో ఆశలు
- పెండింగ్ ప్యాకేజీలు, పరిహారాలుద వెంటనే మంజూరు చేయాలి
- ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు పదేళ్లపాటు ఇంటి పన్ను మినహాయింపు ఇవ్వాలి
- సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగం కృష్ణ

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

సిద్దిపేటలో ఈ నెల 19న జరిగే బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూనిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న పునరావాస సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగం కృష్ణ కోరారు. ముఖ్యమంత్రి పర్యటనపై మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూనిర్వాసితులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివలింగం కృష్ణ మాట్లాడుతూ.. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు కల్పించలేదని విమర్శించారు. అప్పట్లో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఎటిగడ్డ కిష్టాపూర్‌లో చేపట్టిన రెండు రోజుల దీక్షలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారని గుర్తుచేశారు. అప్పట్లో నిర్వాసితుల పక్షాన నిలిచిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కల్పించలేకపోయిన పెండింగ్ ప్యాకేజీలు, ఇంటి స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు, ఒంటరి మహిళల ప్యాకేజీలు, వ్యవసాయ భూముల నష్టపరిహారంతోపాటు నిర్వాసితులకు రావాల్సిన అన్ని పునరావాస ప్రయోజనాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా నివసించిన పాత గ్రామాల పేర్లను మార్చకుండా యథాతథంగా కొనసాగించాలని కోరారు. గజ్వేల్ మున్సిపాలిటీలో విలీనమైన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు పదేళ్లపాటు ఇంటి పన్ను మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మల్లన్నసాగర్‌తోపాటు సిద్దిపేట జిల్లాలోని ఇతర ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు కూడా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని శివలింగం కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.



విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ .



ప్రజా వాయిస్ లక్షేట్టిపేట .

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల లక్షేట్టిపేటలో జరిగిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంక్షేమ గురుకులాల క్రీడా పోటీలను బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలపై కూడా విద్యార్థులు ఆసక్తి చూపించాలని, ఆటలు కూడా విద్యలో భాగమే అని పేర్కొన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలోని 520 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యశోదర, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ గురుకులాల సమన్వయ అధికారి(ఆర్ సి ఓ) సేరు శ్రీధర్, మంచిర్యాల్ జిల్లా కన్వీనర్ శిరీష, పాఠశాల ప్రిన్సిపల్ మంగతోపాటు, అధ్యాపక సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుట్టిన మరుసటి రోజే తండ్రికి రూ.1.5 కోట్ల లాటరీ!



ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి అడుగుపెట్టిందని చాలామంది సంబరపడతారు. పంజాబ్‌కు చెందిన ఓ సామాన్య కుటుంబంలో ఇది అక్షరాలా నిజమైంది. చిన్నారి పుట్టిన కేవలం 24 గంటల్లోనే ఆ తండ్రిని అదృష్టం వరించింది. ఏకంగా రూ. 1.5 కోట్ల బంపర్ లాటరీ రూపంలో సిరుల పంట పండింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని చిన్నారి జననం క్షణాల్లో కోటీశ్వరులను చేసింది.పంజాబ్‌లోని మాన్సా జిల్లా బరేటా పట్టణానికి చెందిన 24 ఏళ్ల యుధ్‌వీర్ సింగ్ వడ్రంగి (కార్పెంటర్) పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణతో పాటు ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పుల భారం అతడిపై తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో నవంబర్ 4న తన గర్భిణి భార్య హర్మన్ కౌర్‌ను సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఆ సమయంలో దారిలో కనిపించిన 'పంజాబ్ స్టేట్ డియర్ 200 మంత్లీ లాటరీ' టికెట్‌ను రూ. 200 వెచ్చించి కొనుగోలు చేశాడు. ఆర్థిక సమస్యల దృష్ట్యా లాటరీ టికెట్ వద్దని భార్య వారించినప్పటికీ, యుధ్‌వీర్ ఆమె పేరు మీదే జీవితంలో మొదటిసారి ఆ టికెట్ తీసుకున్నాడు.అనంతరం నవంబర్ 6న హర్మన్ కౌర్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ ఆనందంలో కుటుంబం మునిగితేలుతుండగానే, మరుసటి రోజే అంటే నవంబర్ 7న లాటరీ ఫలితాలు వెలువడ్డాయి. యుధ్‌వీర్ కొన్న టికెట్‌కు మొదటి బహుమతిగా రూ. 1.5 కోట్లు వచ్చినట్లు నిర్వాహకులు ప్రకటించారు. చిన్నారి పుట్టిన 24 గంటలు గడవకముందే ఇంతటి భారీ మొత్తం వరించడంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ ఇంటికి వచ్చిన మహాలక్ష్మే ఈ అదృష్టాన్ని మోసుకొచ్చిందని భావించిన తల్లిదండ్రులు.. పాపకు 'బర్కత్' (అంటే ఆశీర్వాదం లేదా సంపద) అని పేరు పెట్టారు.ఈ అదృష్టంపై యుధ్‌వీర్ సింగ్ మాట్లాడుతూ.. తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో దేవుడు తమ బిడ్డ రూపంలో ఈ సాయం అందించాడని భావోద్వేగానికి గురయ్యాడు. లాటరీ ద్వారా వచ్చిన ప్రైజ్ మనీతో ముందుగా ఇంటి కోసం చేసిన అప్పులన్నీ తీర్చేస్తానని తెలిపాడు. మిగిలిన మొత్తాన్ని కుమార్తె 'బర్కత్' ఉన్నత చదువుల కోసం, ఆమె ఉజ్వల భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని వివరించాడు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

- మారవెల్లి లో ఘటన

ప్రజా వాయిస్ సంగారెడ్డి :

తన ఇద్దరు ఆడపిల్లలతో కలిసి అత్తగారి ఇంటి నుండి బయలుదేరిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన మెదక్ జిల్లా రెగోడ్ మండలం మార్వేల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్వల్లి గ్రామానికి చెందిన మన్నె కిష్టయ్య పెద్ద కుమారుడు నవీను ఆరేళ్ల క్రితం రేణుక (26)తో వివాహమైంది. వీరికి నిఖిత (5), నిత్యశ్రీ (3) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎనిమిది నెలల క్రితం నవీన్ మరణించడంతో, రేణుక తన ఇద్దరు పిల్లలతో కలిసి జోగిపేటలో నివాసముంటోంది. దీపావళి పండుగ కోసం ఈ నెల 7న రేణుక తన పిల్లలతో కలిసి అత్తగారి ఊరైన మార్వల్లికి వచ్చింది. తిరిగి ఈ నెల 9న ఉదయం 9 గంటల సమయంలో జోగిపేటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. అయితే, ఆమె జోగిపేటకు చేరుకోకపోవడంతో పాటు, ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు జోగిపేటతో పాటు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో మామ మన్నె కిష్టయ్య రెగోడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై పి. పోచయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రం..

- అయోమయంలో అన్నదాతలు

- రోజుల తరబడి ఎదురు చూపులు



ప్రజా వాయిస్, తిమ్మాపూర్ (నవంబర్ 12)::
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో నేటి వరకు కూడా వడ్ల కొనగలు కేంద్రం ప్రారంభం అవ్వని దుర్భరమైన పరిస్థితి నెలకొంది. వడ్లను ఆరబోసి అమ్మకానికి సిద్ధంగా ఉంచి రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుంటే దీన్ని ఆసరా చేసుకుని దళారులు అగ్గువలో కొనుగోళ్లు చేస్తూ రైతుల నోట్లో మట్టి కొట్టే పనిలో పడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు చొరవ చూపి వీలైనంత తొందరగా కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..





ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆశా వర్కర్ల సమ్మె నోటీసు..

- ఎన్నికల హామీ ప్రకారం ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్



ప్రజా వాయిస్ /దుబ్బాక :
ఆశ వర్కర్లు డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మె చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గురువారం సిఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఆశ వర్కర్లకు ఫిక్స్ డు వేతనం 18000 రూపాయలు నిర్ణయించాలని పీఎఫ్,ఇఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు నిరంతరం బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సేవలందిస్తున్నారనీ గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యే విధంగా చూస్తూ తల్లి,బిడ్డ ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారనీ తెలిపారు. సీజనల్, వ్యాధులు, అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఏఎన్సీ, పిఎన్సి, టార్గెట్స్, ఎన్సిడి ఆన్లైన్ సర్వే, స్పాటమ్ డబ్బాలను మోయడం,ఎగ్జామ్ డ్యూటీలు, డ్రైడే, ఫ్రైడే లెప్రసీ, పల్స్ పోలియో తదితర అనేక పనులు ప్రతి రోజూ నిర్వహిస్తున్న వీరికి ఏ సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు వేతనాలు 18000 రూపాయలకు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చి నేటి వరకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆశలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆశాలకు రూ.18,000/-ల ఫిక్స్ వేతనం. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50,000/-ల మట్టి ఖర్చులను వెంటనే నిర్ణయించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి.పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ ల పరిష్కారం కొరకు 2026 డిసెంబర్ 15 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ ఆశ వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కోశాధికారి సిహెచ్. భాగ్యలక్ష్మి,భాలమణి, కవిత, శారద, లత, సంతోషి,చంద్రకళ, స్వరూప, లావణ్య, లక్ష్మీ, రేణుక, అరుణ, నవనీత, పొచవ్వ తదితరులు పాల్గొన్నారు

మాట ఇచ్చిన 36 గంటల్లోనే సైకిల్ బహుమతి..చిన్నారి కల నెరవేర్చిన ఎంపీ వంశీకృష్ణ

ప్రతిభకు ప్రోత్సాహంగా ఐదో తరగతి విద్యార్థినికి సైకిల్ అందజేత

జిల్లా స్థాయి పఠన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన సాయి విజ్ఞత

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న పెద్దపల్లి ఎంపీ



ప్రజా వాయిస్ పెద్దపల్లి
విద్యార్థినికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. హామీ ఇచ్చిన కేవలం 36 గంటల్లోనే సైకిల్ అందించి ఐదో తరగతి విద్యార్థిని సాయి విజ్ఞత ఆనందానికి కారణమయ్యారు. ఇటీవల ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అదే సమయంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పఠన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన ఐదో తరగతి విద్యార్థిని సాయి విజ్ఞత ప్రతిభను ఎంపీ అభినందించారు. ఆమె చదువులో చూపిన ప్రతిభకు ప్రోత్సాహంగా సైకిల్ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం 36 గంటల్లోనే సైకిల్‌ను అందజేసి తన హామీని నెరవేర్చారు. కొత్త సైకిల్ అందుకున్న సాయి విజ్ఞత సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థినికి ఇచ్చిన మాటను నిలబెట్టి ప్రోత్సహించిన ఎంపీ వంశీకృష్ణకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం వారిలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 7 లక్షల రూపాయల విరాళం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాద్రి పృథ్వీరాజ్

నూతన ఆలయాల నిర్మాణాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తా



పటాన్ చెరువు ప్రజావాయిస్
ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అన్నారు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడలో నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి(ద్వార పాలకుల మండపం నిర్మాణం కోసం) రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని అందజేశారు.ఈ నెల 22న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని పృథ్వీరాజ్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లు, దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దేవస్థాన అభివృద్ధికి తనవంతు సహకారంగా రూ.7,00,116 (ఏడు లక్షల నూట పదహారు రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థాన నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాకుండా భక్తి, ఐక్యత, సేవాభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రాలని పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు, MPR యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్గచైతన్య పోరాటంతో దోపిడిని అడ్డుకుందాం

పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీ

ఎంసీపీవర్గచైతన్యంతో అడ్డు కోవాలి

సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న



ప్రజా వాయిస్,కొత్త గూడ
పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీ ఎంసీపీ తను వర్గ చైతన్యంతో అడ్డు కోవాలని.సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. కొత్త గూడ మండలం ముస్మి గ్రామంలో గొంది లక్ష్మక్క సంతాప సభ సిద్ధబోయిన జీవన్ అధ్యక్షతన నేడు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిన్న చంద్రన్న మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వెనకబడ్డ ఆదివాసి గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలలో ఆర్థికశీ గా మార్పు తీసుకురావడానికి ఈ ప్రాంతంలో విప్లవకారులు చేసిన కృషి గొప్పదని అన్నారు. తినటానికి తిండి దొరకని ఈ ప్రాంత ప్రజలకు పోడు భూములు కొట్టించి పంటను పండించుకోవడానికి పార్టీ అండగా నిలిచిందన్నారు. ఆ క్రమంలో అనేకమంది విప్లవకారులు తమ విలువైన నిండు జీవితాన్ని ప్రజల కోసం అర్పించారని గుర్తు చేశారు. ఆ క్రమంలో గొంది లక్ష్మి లాంటి అనేకమంది కార్యకర్తలు అనేక మంది కొండంత అండగా నిలిచారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భహుళ జాతి కంపెనీలకు, దోపిడీదారులు అటవీ ప్రాంతాలలోని విలువైన ఖనిజ సంపదను దోచుకపోవటానికి సంపూర్ణ సహకారం ఇస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలను నిర్వాసితులుగా మార్చి వారి బ్రతుకుతెరువును దెబ్బతీస్తున్న వారిపై ఐక్య సంగతి తప్పురాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంగా ఉద్యమించాలని అప్పుడు మాత్రమే అమరులకు నిజమైన నివాళి అని అన్నారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోపి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్ , సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బొర్ర ఆనంద్ లు మాట్లాడుతూ గద్ది లక్ష్మక్క ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిదరబోయిన పాపయ్య కురుసం రంగయ్య వాసం పాపయ్య, గొంది సమ్మయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కల్తీ ఎర్రక్కతదితరులు ఈ సంతాప సభలో ప్రసంగించారు.



పేద ప్రజలకు ఆసరా అందించడమే లక్ష్యం: 552 మంది లబ్ధిదారులకు పెన్షన్ కార్డుల పంపిణీ - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన ఆసరా పెన్షన్ కార్డుల ప్రొసీడింగ్స్ అందజేత.

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వ పెన్షన్ కొండంత ఆర్థిక భరోసానిస్తుందని వ్యాఖ్య

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని స్పష్టత

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం
నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ ఎంతో అండగా నిలుస్తుందని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. గురువారం బోథ్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 552 మంది నూతన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డుల మంజూరు పత్రాలను (ప్రొసీడింగ్స్) ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ఆర్థిక స్వావలంబన కోసం సంక్షేమ పథకాలు ఎంతో కీలకమన్నారు. ఆసరా పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఆత్మగౌరవంతో కూడిన ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు పారదర్శకంగా అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతర్మాదంలో మంత్రి దామోదర్...

- వేల కోట్లు నిధులు తెచ్చిన నిరుత్సాహం

- ఏ ఒక్క మండలంలో క్యాడర్ సంతృప్తిగా లేదు..

- అసలు లోపం ఎక్కడ అనేదానిపై మంత్రి ఆరా..

ప్రజా వాయిస్ సంగారెడ్డి :
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్లు నిధులు తీసుకొస్తున్నారు. అయినా కింది సాయి క్యాడర్లో నిరుత్సాహం ఉంది. దీనికి ప్రధాన కారణం ఏమిటి అని.. కిందిస్థాయి కార్యకర్తలు ఎందుకు ఇంత కిందిస్థాయి కార్యకర్తలు (మండల) ఉన్నారు. అనేదానిపై అధిక స్పెషల్ బ్రాంచ్ తో పాటు అతనికున్న వివిధ సామాజిక వర్గాల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక్కొక్క మండలానికి వేలకోట్ల నిధులు మంజూరు చేసిన ఈ అసంతృప్తి ఎందుకు వస్తుంది అనేది తనకు తెలువాలంటూ పట్టు పడుతున్నారు. దీనిపై ప్రజా వాయిస్ ఏడు మండలాల్లో పూర్తిస్థాయిలో పార్టీ చార్డర్ నుంచి మండల అధ్యక్షుల వరకు అభిప్రాయం సేకరణ చేయగా కొన్ని సందర్భాల్లో మంత్రి పీఏగా పనిచేస్తున్న వ్యక్తులు సరైన సందర్భంలో స్పందించకపోవడంతో పాటు స్థానిక నాయకులు కూడా సహకరించండి కారణంగా కింది స్థాయి క్యాడర్ పూర్తిగా నిర్వాహానికి గురవుతున్నారు. ఎన్నికల సమయంలో అన్నింటికీ తానై ఉంటా ఏ కష్టం వచ్చినా నేనే అన్నట్లుగా ఉన్నాను అని చెప్పిన త్రిష దామోదర్ ఇప్పుడు ముఖం చాటేసి నట్టుగా వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ ప్రస్తుతం అందరూ నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలే మంత్రి పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీన్ని గమనించిన మంత్రి దామోదర్ ప్రతి మండలానికి వేల కోట్ల నిధులు తీసుకువచ్చిన ఎందుకు ఈ అసంతృప్తి అనేది మండల స్థాయి నాయకుల్లో ఉంది అనేది అర్థం కావడం లేదంటూ విద సీనియర్ నాయకులు ముందే మంత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది. ఇటీవల జరిగిన మండల అధ్యక్షుల ఎంపికలో కూడా అన్ని వర్గాలకు సమచిత స్థానం కల్పించి పదవులు ఇచ్చిన అసంతృప్తి ఎందుకు వస్తుందని అర్థం కావట్లేదు అంటూ మంత్రి తలబాదుకుంటున్నారు. కానీ దీనికి ప్రధాన కారణం ఆయన వ్యక్తిగత పీఏలు చేస్తున్న దేహారాలే అని చెప్పవచ్చు. కొన్ని సందర్భాల్లో స్వయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వ అధికారులు వెళ్లి వివిధ వారి వ్యక్తిగత వ్యవహారాలలో మంత్రి దగ్గరికి వెళితే ఇది ఇప్పుడు కాదు మనమేం చేయలేమంటూ నిర్మమాటంగా చెప్పడం దామోదర్ కు ఆనాడుగా వస్తున్న అలవాటు. దాన్ని ఆసరా చేసుకొని కొందరు మండల స్థాయి నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఇక రాజకీయాలు విషయాల్లోకొస్తే వివిధ మండలాలకు చెందిన నాయకులు తాము చెప్పిన ఏ ఒక్క పని కూడా చేయకుండా తమపై దృశ్య ప్రవర్తిస్తూ దూషిస్తున్నారని ఆర్పిస్తున్నారు. ఇది మాత్రం ఇంతవరకు సమంజసం అనేది ఆ పార్టీ నాయకులకే తెలుసు అంటూ మండల స్థాయి నాయకులే చెప్తున్నాను. మంత్రి పేరుతో ఆయన పిఏలుగా పనిచేస్తున్న కొందరు వ్యక్తులు ప్రతిపక్ష పార్టీకి చెందిన వారి పనులు మాత్రం ఎలాంటి కాలక్షేపణ లేకుండా క్షణాల్లో తీసేస్తున్నారు... అదే పనిని మంత్రి చెప్తే గాని చేయలేము అని నీరు మొంమాటగా పి ఎ లు చెప్తున్నారు . కానీ అధికార పార్టీకి చెందిన మండల జిల్లా స్థాయి నాయకులు తీసుకెళ్లిన ఫైల్ ను కాదని ప్రతిపక్ష పార్టీలు నాయకులు తీసుకొచ్చిన ఫైల్ను మంత్రి ముందు పెట్టి సంతకాలు చేయించడం పై అధికార పార్టీకి చెందిన నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి కష్టపడి నిధులు తీసుకువచ్చిన కిందిస్థాయి క్యాడర్లో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దానికి ఆయన వ్యక్తిగత సహాయకులతో పాటు కొందరు నాయకులై ప్రధాన కారణం అని చెప్పవచ్చు.



రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స..

ప్రధానమంత్రి 'పీఎం రాహత్' పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి..

ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి..

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



ప్రజా వాయిస్ సంగారెడ్డి :

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సకాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి 'పీఎం రాహత్' పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో.. జిల్లాలోని 24 ఎంపానెల్డ్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సాంకేతిక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పథకం కింద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఒక్కొక్కరికి రూ. 1,50,000 వరకు ఉచిత వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఎంపానెల్డ్ ఆసుపత్రులకు తరలించి, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు, ఆరోగ్యశ్రీ సిబ్బంది ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ప్రమాద బాధితుడికి ఉచిత వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి 'పీఎం రాహత్' పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి రోడ్డు ప్రమాద బాధితుడికి ఉచిత వైద్య చికిత్స అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ, సంబంధిత శాఖల అధికారులు, 24 ఎంపానెల్డ్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి చరణ్, ఎన్ఐసీ, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ ప్రవీణ్‌లు ప్రధానమంత్రి పీఎం రాహత్ పథకానికి సంబంధించిన ఈ దారి అప్లికేషన్ వినియోగం, పనితీరు, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు.



తురక కాశల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్‌లో ఆత్మగౌరవ భవనం నిర్మించాలి

సీఎం రేవంత్ రెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ వినతి

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

తురక కాశల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం. తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజరుద్దీన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబెదుల్లా కొత్వాల్ ఆధ్వర్యంలో ఆయన సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పవర్ టూల్స్, జనరేటర్ల పథకాల పట్ల సమాజ ప్రజలు సంతోషంగా ఉన్నారని బడే సాబ్ తెలిపారు. దీంతో పాటు హైదరాబాద్‌లో తురక కాశల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఎంను బడే సాబ్ రెండోసారి కలవడం పట్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా 'చేయూత' పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన పింఛన్ ప్రొసీడింగ్స్ అందజేత

జిల్లాకు 14 వేలు, రూరల్ మండలానికి 700లకు పైగా కొత్త పింఛన్లు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వం

ఈ నెల 20వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీల వారీగా పత్రాల పంపిణీ కొనసాగుతుందని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు అండగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల కొత్త 'చేయూత' పింఛన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా గురువారం (12-11-2026) ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఘనంగా పంపిణీ చేశారు. శుక్రవారం నుండి ఈ నెల 20వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మిగిలిన లబ్ధిదారులకు పత్రాలను అందజేయనున్నారు. దీంతో పాటు భూమి లేని నిరుపేద కూలీల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం రూ. 5 లక్షల 'ఇందిరమ్మ కుటుంబ బీమా' పథకాన్ని కూడా సమర్థవంతంగా అమలు చేస్తోంది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లాకు 14,000లకు పైగా, ఆదిలాబాద్ రూరల్ మండలానికి 700లకు పైగా కొత్త పింఛన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి సంజీవ్ రెడ్డి, సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేక చొరవ చూపి ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు మంజూరు చేయించినందుకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. వెంకట్ యాదవ్, సర్పంచులు ఎం. కిషన్, అత్రం గంగారాం, కె. గంగన్న, కె. లక్ష్మణ్, సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, దండు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.







పురాతన కట్టడాల పరిరక్షణకు పూర్తి సహకారం కలెక్టర్ అనురాగ్ జయంతి

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వినతికి సానుకూల స్పందన

తక్షణ చర్యలకు సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలను కాపాడేందుకు పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హామీ ఇచ్చారు. కట్టడాల పరిరక్షణ కోరుతూ ఇటీవల సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.గురువారం మండల కేంద్రంలో పర్యటించిన కలెక్టర్‌కు, సర్పంచ్ మరియు పాలకవర్గం కట్టడాల దుస్థితిని వివరించారు. చారిత్రక కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, కార్యదర్శి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ కొన్‌రెడ్డి నరసింహ, మందుగుల బాలకృష్ణ, చిలుకూరి శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, ఎండి అలీమా యూసఫ్, సభావత్ రఘునాయక్, చింతల శైలజ సత్యనారాయణ, సింగం బిక్షపతి, సింగపంగ ప్రశాంతి రమేష్, నీళ్ళ అనిత శంకర్, బల్గూరి శివసాగర్, పట్నం బాలకృష్ణ గౌడ్, గునిగంటి రాజు గౌడ్, వడ్డేపల్లి శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆసియా పారా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన దీప్తి జీవంజికి సన్మానం

అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని చాటిన దీప్తి..

యువ క్రీడాకారులకు ఆదర్శం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా వాయిస్ వరంగల్ /పర్వతగిరి

జపాన్‌లో ఇటీవల నిర్వహించిన ఆసియా పారా గేమ్స్-2026లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ, పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవంజిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు సన్మానించి అభినందించారు. హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీప్తి జీవంజిని శాలువాలతో సత్కరించి, ఆమె సాధించిన అద్భుత విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జపాన్‌లో జరిగిన ఆసియా పారా గేమ్స్--2026లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో దీప్తి జీవంజి కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడంతో పాటు తన ప్రతిభతో రికార్డు సృష్టించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై తెలంగాణ రాష్ట్రం పేరును మారుమోగించి, భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవంజి విజయన్ని కొనియారు.

ఎంబీబీఎస్ విద్యార్థిని చందనకు రూ.27 వేల ఆర్థిక చేయూత

- **ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహం**
- **కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం**
- **కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటికల మైపాల్ రెడ్డి**

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన కొండపాక మండల కేంద్రానికి చెందిన కొమ్ము చందనకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిటికల మైపాల్ రెడ్డి ఆర్థిక చేయూత అందించారు. ఆమె మొదటి సంవత్సరం ఫీజు నిమిత్తం రూ. 27 వేల నగదును అందజేసి వైద్య విద్యకు ప్రోత్సాహం కల్పించారు. ఈ సందర్భంగా చిటికల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పేదరికం ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో తన తల్లిదండ్రులు చిటుకుల లక్ష్మమ్మ, రాంరెడ్డి పేర్లతో చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా తన కుమారుడు మణిదీప్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని చందనకు మొదటి సంవత్సరం ఫీజు కోసం రూ. 27 వేల ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చందనను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందన తండ్రి నర్సింలు, తమ్ముడు సతీష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి పరీక్షలు

పశువులకు చికిత్స.. ఉచితంగా మందుల పంపిణీ

ప్రజా వాయిస్, చిలుకూరు,నవంబర్12 :

చిలుకూరు మండలం రామచంద్రనగర్ గ్రామంలో జిల్లా ఖనిజ నిధుల సహకారంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో గర్భకోశ వ్యాధుల నివారణ, చికిత్స నిమిత్తం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. మొత్తం 50 పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులను పశుపోషకులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాయిలి నాగరాజు, ఉపసర్పంచ్ కృష్ణకుమారి సోమయ్య, పశువైద్యాధికారులు డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ సురేష్, గోపాలమిత్రులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ పశు పోషకులు పాల్గొన్నారు.



నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు...

ప్రజా వాయిస్ భీమదేవరపల్లి.

ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి ఆవరణలో ఇఫ్కో వారి ఆధ్వర్యంలో నానో ఎరువుల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పద్మ, టి.ఆర్.వి.కె సైంటిస్ట్ డా. ఇ. నర్సయ్య గారు రైతులను ఉద్దేశించి ప్రస్తుత ఎలినో పరిస్థితుల వల్ల ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని, సమతూల్యమైన ఎరువుల వినియోగం చేసుకోవాలని అలాగే పంటలకు కొత్త రకమైన నానో ఎరువుల గురించి మక్కజొన్న, జవార్ జొన్న పంటలలో ఎలాంటి సమయాలలో వాడాలి, ఎంత మోతాదులో పిచికారి చేసుకోవాలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ముఖ్య అథిదులు గా ములుకనూరు సొసైటి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి, ఇఫ్కో ప్రతినిధి జె. అక్షయ్ రెడ్డి, షిండె విశాల్, పాల్గొనడం జరిగింది.



బహుజనుల హక్కుల కోసం ఉద్యమించాలి..

- 20న ఐక్య మండల సమావేశం

- దుబ్బాక మండల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకుల పిలుపు

ప్రజా వాయిస్ /దుబ్బాక :

ఈనెల 20వ తేదీన దుబ్బాక మండల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల బహుజన నాయకులు పిలుపునివ్వడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో హక్కుల సాధన కోసం అదే విధంగావెనుకబడిన వర్గాల ప్రజలకు తమ హక్కుల కోరకై తమ ఆత్మగౌరవ సామాజిక మనత్వ న్యాయం కోసం ఉద్యమించవలసిన అవసరము ఎంతో ఉన్నదని తెలిపారు. కావున దుబ్బాక మండల పరిధిలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలందరూ పార్టీలకతీతంగా ఈనెల 20 తారీఖున వైశా భవన్ దుబ్బాకలో జరిగేటువంటి సమావేశాన్ని విజయవంతం చేసి మన హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు మచ్చ శ్రీనివాస్, పల్లె వంశీకృష్ణ గౌడ్, రాజేశ్వర్ యాదవ్, కాల్వ లింగం, దొరగోళ్ల శ్రీకాంత్ యాదవ్, కరికే శ్రీనివాస్, కుంభాల రవి, మహేష్, ఆస రవి, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన పోటీలు

ప్రజా వాయిస్ హుస్నాబాద్:

హుస్నాబాద్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల మరియు బాలుర పాఠశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (జూజు) ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. హుస్నాబాద్ ఈఆర్వో/ఆర్డీవో వి. రామ్మూర్తి సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఎన్నికల ప్రక్రియ, ఎలక్టోరల్ రోల్, ఈవీఎం (జుఎవీ), వీవీప్యాట్ (ఎవ్యూూ), పోలింగ్ మరియు కౌంటింగ్ విధానాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా, స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత మరియు ఓటింగ్ ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో క్విజ్ విభాగం నుండి 10 మందిని, వ్యాసరచన విభాగం నుండి 10 మందిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మా రెడ్డి, ఎంఈవో మనీలా, డీటీ ఎలక్షన్ రాజు, సీనియర్ అసిస్టెంట్ పర్వేజ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి, మహేందర్, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, శంకర్, బోడ ప్రభాకర్ రెడ్డి, డి. సంపత్ రెడ్డి, రమణారెడ్డి, సీఆర్పీలు జ్యోష్ణ, స్వప్న, స్వామి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అప్పారావు, సుహాని, పల్లవి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు!

అక్రమ బోర్‌వెల్స్‌పై ఎమ్మార్వో ఉక్కుపాదం!

రెండు అక్రమ బోర్‌వెల్స్‌కు రూ.15 వేల జరిమానా విధించిన అమీన్‌పూర్ ఎమ్మార్వో

పటాన్ చెరువు ప్రజావాయిస్



అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు బోర్‌వెల్స్‌ను గుర్తించిన అమీన్‌పూర్ ఎమ్మార్వో వెంకటేష్, సంబంధిత నిర్వాహకులకు మొత్తం రూ.15 వేల జరిమానా విధించారు.అక్రమ బోర్ల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మార్వో వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా బోర్లు వేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బోర్‌వెల్స్ ఏర్పాటు చేసుకునే వారు ముందుగా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ బోర్ల నియంత్రణకు నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని ఎమ్మార్వో వెంకటేష్ వెల్లడించారు.

అస్పృశ్యత మహాపాపం..కులవివక్షకు చరమగీతం పాడాలి.!

సమానత్వం, సామాజిక ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది.. అప్పల ప్రసాద్

కులాలకు అతీతంగా అందరం భారతీయులమే..

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజా వాయిస్ / అనుముల:

అస్పృశ్యత, అంటరానితనం మహాపాపమని, సమాజంలో కులవివక్షకు ఏమాత్రం తావులేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వం, ఐక్యతా భావాలతో ముందుకు సాగాలని సామాజిక సమరసత వేదిక జాతీయ సాంస్కృతిక విభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్ పిలుపునిచ్చారు.సంత్ శ్రీ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంటరానితనం ఓ సామాజిక దురాచారమని, ఇది సమాజంలో అసమానతలకు కారణమవుతుందని పేర్కొన్నారు. కులాలకు అతీతంగా మనమంతా భారతీయులమని, ఒకే తల్లి బిడ్డలమనే భావన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో అన్ని కులాల పెద్దలు సమన్వయంతో పనిచేస్తూ సామాజిక ఐక్యతకు కృషి చేయాలని సూచించారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, గ్రామీణ ఉత్సవాలు, గ్రామదేవతల పండుగలు, జాతరలను కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటేలా నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, సమాజ పెద్దలు చైతన్యం కల్పించాలని



పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆదిత్య ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నులక రవీందర్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కీసర యుగంధర్ రెడ్డి, పాంపాటి పాందరయ్య, పర్యావరణవేత్త సురేష్ గుప్తా, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును కాపాడుకోవాలి

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృథాను అరికట్టాలి

యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



ప్రజా వాయిస్ - వేములపల్లి:

ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు సూచించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు పేర్కొన్నారు.గురువారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల అభివృద్ధి కార్యక్రమాలు, సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుపై మండల స్థాయి సమీక్ష సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మండల పరిధిలో ఇప్పటివరకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయా పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రానున్న యాసంగి సీజన్‌లో వరి సాగు చేపట్టకుండా, అందుబాటులో ఉన్న నీటి లభ్యతను బట్టి రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకునేలా రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ రంగాన్ని సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు జలసిరి కార్యక్రమం

భూగర్భ జలమట్టాలను పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సూచించారు. గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అనువైన ప్రదేశాల్లో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ హేమలత, ఎంఈవో లక్ష్మణ్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి, సూపరింటెండెంట్ జ్యోతి, ఎంపీఓ లలిత, ఏవో కిషోర్ నాయక్, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం జానకి, సర్పంచులు పిల్లల సందీప్, ఎలికట్టి భరత్, సతీష్, చంద్రయ్య, సైదులు, ఉపేంద్రమ్మ, మౌనిక, మమతతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలకు ప్రజా ప్రభుత్వం భరోసా.... వచ్చే దీపావళికి టవర్లు సిద్ధం: మంత్రి పొంగులేటి

రాజేంద్రనగర్‌లో లక్కీ డ్రాతో ఇళ్ల కేటాయింపు...చిన్నారి చేతుల మీదుగా లబ్ధిదారుల ఎంపిక

ప్రజావాయిస్॥ రాజేంద్రనగర్:

సొంతిల్లు అనేది పేదల కల మాత్రమే కాదు,వారి ఆత్మగౌరవానికి ప్రతీక,ఆ కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌తో కలిసి ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా,కేటాయింపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 23 నియోజకవర్గాల్లో చేపట్టిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణాలను వచ్చే దీపావళి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించి పారదర్శకంగా ఇళ్ల కేటాయింపులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ



ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, తదుపరి విడతల్లోనూ అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కులమత,రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో పేదల కలలను సహకారం చేసేందుకు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.రానున్న దీపావళి నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి,మాజీ ఎమ్మెల్యే కిచన్నగారి లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి,హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్, రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..

జెన్‌పాక్ట్‌తో కీలక భాగస్వామ్యం

హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న క్రమంలో మరో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇక్కడ తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రఖ్యాత సంస్థ 'మార్స్' (మ్ఖితీం), ఐటీ సేవల సంస్థ 'జెన్‌పాక్ట్' భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సరికొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను గురువారం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు.ఈ సరికొత్త కేంద్రం ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రారంభ దశలో భాగంగా 400 నుంచి 525 మంది జెన్‌పాక్ట్ ఉద్యోగులతో కార్యకలాపాలు సాగనున్నాయి. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే కాలంలో మరో 70,000 చదరపు అడుగుల స్థలాన్ని జోడించి, ఉద్యోగుల సంఖ్యను దాదాపు 1,000 మంది మార్స్ అసోసియేట్స్ స్థాయికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కేంద్రం ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక సేవలపై దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాఫ్ట్‌వేర్ అండ్ క్లౌడ్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, డేటా అండ్ అనలిటిక్స్ వంటి కీలక టెక్నాలజీ విభాగాల్లో హైదరాబాద్ కేంద్రం నుంచి గ్లోబల్ సేవలు అందనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అందించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించనుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. స్నికర్స్, ఎం అండ్ ఎమ్స్, పెడిగ్రీ, రాయల్ కెనైన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ల ద్వారా మార్స్ సంస్థ ప్రజలకు సుపరిచితమని పేర్కొన్నారు. అంతటి గుర్తింపు ఉన్న సంస్థ తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగరాన్ని ఎంచుకోవడం హర్షణీయమని తెలిపారు. తెలంగాణలో ఉన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం, ప్రతిభావంతులైన మానవ వనరులు ఐటీ రంగ విస్తరణకు చక్కటి అవకాశాలను కల్పిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్స్ మరియు జెన్‌పాక్ట్ బృందాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.





గంగాపూర్ గ్రామంలో భూముల పునఃసర్వే పనులను పరిశీలించిన అదనపు పాలనాధికారి రాయి సిడాం చిత్రు

క్షేత్రస్థాయిలో జరుగుతున్న భూ కొలతల ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించిన రెవెన్యూ అదనపు పాలనాధికారి

పునఃసర్వే పనులను అత్యంత పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని స్పష్టత

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

బజార్‌హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల పునఃసర్వే పనులను రెవెన్యూ అదనపు పాలనాధికారి రాయి సిడాం చిత్రు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ శివారులోని వ్యవసాయ భూముల వద్దకు వెళ్లిన ఆయన, సర్వే సిబ్బంది నిర్వహిస్తున్న కొలతల తీరును, రికార్డుల నమోదు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల పునఃసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో భూ కొలతలు నిర్వహించాలని అదనపు పాలనాధికారి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోగా పునఃసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. శ్యామ్ సుందర్, మండల సర్వేయర్ బాపురావు, మండల గిర్దావర్ రాథోడ్ నూర్ సింగ్, గ్రామ పాలనాధికారి అనసూయ, గ్రామ సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పశువులకు ఉచిత వైద్య సేవలు.!

గర్భకోశ వ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య శిబిరం

50 పశువులకు పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

జిల్లా ఖనిజ నిధుల సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

పశుపోషకులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన

ప్రజా వాయిస్, చిలుకూరు:

పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిలుకూరు మండలం రామచంద్రనగర్ గ్రామంలో జిల్లా ఖనిజ నిధుల సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ, చికిత్స కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో గ్రామంలోని పశువులకు వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి, గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. మొత్తం 50 పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు పశుపోషకులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని, పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాయిలి నాగరాజు, ఉపసర్పంచ్ కృష్ణకుమారి సోమయ్య, పశు వైద్యాధికారులు డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ సురేష్, గోపాలమిత్రులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ పశుపోషకులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా

విద్యాసంస్థల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని డిమాండ్

ప్రజా వాయిస్, కోరుట్ల:



యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలలను సైతం గంజాయి ముఠాలు వదలడం లేదని మండిపడ్డారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు నిఘా పెట్టి సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని, అక్రమ విక్రయాలు జరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆర్భాటమేనా?..

వడ్లు కొనడం మరిచిన అధికారులు!

ప్రజా వాయిస్ హుస్నాబాద్

హుస్నాబాద్ మార్కెట్ యార్డుతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాదాపు 20 రోజులు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ మద్దతు ధరకు వడ్ల కొనుగోళ్లు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. ఒకవైపు ఎల్-నినో ప్రభావం, కరెంటు కోతలతో నానా అవస్థలు పడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువస్తే, కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాకులు చెబుతున్న సిబ్బంది.. దళారుల పాలవుతున్న ధాన్యం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వడ్లు పూర్తిగా ఎండి, తేమశాతం 10 నుండి 11 మధ్యలోనే ఉన్నప్పటికీ కొనుగోలు చేయడానికి సిబ్బంది ముందుకు రావడం లేదు. ధాన్యం తూకం వేయమని అడిగితే మిషన్ల రిపేర్లు ఉన్నాయని, ఇంకా రైస్ మిల్లుల అలాట్మెంట్ పూర్తి కాలేదని సిబ్బంది రకరకాల సాకులు చెబుతున్నారు. కొనుగోలు సంస్థల తీవ్ర జాప్యంతో విసుగు చెందిన రైతులు, గత్యంతరం లేక మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ఫలితంగా మార్కెట్ యార్డుకు వచ్చిన వడ్లు బయటకు తరలిపోతున్నాయి.

మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తాం: విపక్ష నేతల హెచ్చరిక

మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ అధికార ప్రతినిధి మల్లికార్జున గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు చర్యలు చేపట్టకపోతే, బాధిత రైతులతో కలిసి మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గంగుల కనకయ్య, కాశవేణి ఓదయ్య, మేదరబోయిన కుమార్ స్వామి తదితరులు పాల్గొని తమ గోడును వెళ్లబోసుకున్నారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు పరామర్శ

కలిసిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్

ప్రజా వాయిస్, కోరుట్ల:

కథలాపూర్ పర్యటనలో కాలికి గాయమైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గురువారం పరామర్శించారు. వేములవాడలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా, తెడ్డు విజయ్, వోలెపు రాజేష్, ఎర్ర గణేష్, దర్శనం రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ సంతకం ఫోర్జరీ. నిధులు కాజేసిన కుమారుడి అరెస్ట్

ఫిర్యాదుతో విచారణ జరిపి చర్యలు తీసుకున్నఅధికారులు

గ్రామంలోసంబరాలు చేసుకున్న ప్రజలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు

ప్రజా వాయిస్ గూడూరు

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో సర్పంచ్ కుమారుడు 'బోడ కిషన్' ను పోలీసులు అరెస్ట్ చేశారు. సర్పంచ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులను స్వాహా చేశాడన్న ఆరోపణలపై గ్రామస్తులు గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించగా, ఫోర్జరీ జరిగినట్లు నిర్ధారణ అయింది.ఈ క్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి చిరంజీవులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు బోడ కిషన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మహబూబాబాద్ కోర్టులో హాజరుపరిచారు. అక్రమాలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్ పట్ల గుండెంగ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ప్రజాధనాన్ని కాజేసే ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల అనధికారిక పెత్తనానికి ఈ ఘటన ఒక గట్టి గుణపాఠమని, తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మహిళా సాధికారతకు కుట్టు శిక్షణ ఎంతో దోహదం - మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరువు ప్రజావాయిస్

భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి. కాలనీలో జానని మహిళా మండలి ఆధ్వర్యంలో, అక్షయ శక్తి ఫౌండేషన్ సహకారంతో మహిళా సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇలాంటి వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు కుట్టు శిక్షణ అందించడం ద్వారా వారు స్వయంగా ఉపాధి పొందుతూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అక్షయ శక్తి ఫౌండేషన్ సభ్యురాలు వాణి, వీరస్వామి, శివరాం రెడ్డి, జానని మహిళా మండలి సభ్యులు లక్ష్మి, స్వర్ణలత, మహిళ నాయకులు లత శ్రీ,జ్యోతి, సొసైటీ అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు నారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, చిన్న, సురేందర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఈపీఎఫ్ కార్యాలయం తరలించొద్దు

అధికారులను కోరిన ఎంపీ రఘునందన్ రావు

పటన్ చెరువు ప్రజావాయిస్

పటాన్చెరు పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయం తాత్కాలికంగా నగరంలోని కొత్తగూడ కు తరలించడాన్ని వెంటనే విరమించుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొందరు కార్మికులు విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకు రాగా ఆయన వెంటనే స్పందించి పటాన్చెరు కమిషనర్ తో మాట్లాడారు.ప్రస్తుతం ప్రైవేట్ బిల్డింగ్ లో ఉన్న కార్యాలయం రెంటల్ అగ్రిమెంట్ ని రెన్యువల్ చేసేందుకు భవన యజమాని నిరాకరించడం వల్ల పటాన్చెరు బస్ స్టాండ్ మూడో అంతస్తులో కి మార్చాలని నిర్ణయించామని,కార్యాలయానికి అవసరమైన మార్పులు,చేర్పులకు కనీసం మూడు,నాలుగు నెలల సమయం పడుతుందని కమిషనర్ తెలిపారు.అందువల్ల తాత్కాలికంగా కొత్తగూడ కు తరలించాలని నిర్ణయించామని చెప్పారు.దీనిపై ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.సమస్య ఉంటే కనీసం స్థానిక ఎంపీ లేదా ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు.తక్షణం తరలింపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు.భవన యజమానితో మాట్లాడి మరో మూడు నెలలు గడువు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఒక్కసారి కార్యాలయం హైదరాబాద్ కి తరలి వెళ్తే తిరిగి వెనక్కి రాదని,దానివల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.వెంటనే తరలింపు ని నిలిపివేయాలని ఉన్నత అధికారులతో కూడా తాను మాట్లాడుతానని స్పష్టం చేశారు.



అన్నదానం మహా దానం

హోతి (కే) గ్రామ క్రైస్తవ యువకులు అన్నదానం నిర్వహణ..

క్రైస్తవ సోదరులకు కృతజ్ఞతలు వెల్లువ..

ధారుర్ జాతరకు కాలినడకన క్రైస్తవ జనం..

దారిపొడవునా ఉచిత అన్నదాన శిబిరాలు..

ప్రజా వాయిస్ జహీరాబాద్: ధరూర్

104 వ జాతరను పురస్కరించుకుని జహీరాబాద్ ప్రాంత క్రైస్తవ యువకులు ఎంతో నియమనిష్టలతో అన్నదానం నిర్వహిస్తున్నారు.అంతేకాకుండా దారి పొడవునా వెళ్ళే క్రైస్తవ సోదర సోదరి మణులకు యువకులు సొంత డబ్బుతో అన్నదానం నిర్వహించడం జరిగింది.. అంతేకాకుండా పాదయాత్రికులకు అన్నదాన, సేవా శిబిరాలు వేలాది మంది భక్తులు కాలినడకన ధారుర్ బయలుదేరుతుండటంతో దారిపొడవునా పలు సేవా సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన ఏర్పాటు చేశారు. అలాగే క్రైస్తవ జనం మహారాష్ట్ర, కర్ణాటక జిల్లాల నుంచి జహీరాబాద్ మీదుగా నుంచి సుమారు దాదాపు 120 కిలో మీటర్ల దూరంలో ధారుర్ జాతర దారి పొడువున ఉచిత వైద్య సేవలు, విశ్రాంతి టెంట్లు, మంచినీటి వసతి, నిరంతర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ ఉదాతను చాటుకుంటున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం జాతర ఉత్సవాలు ముమ్మరంగా ధారుర్ కాలినడకన వెళ్తున్న క్రైస్తవులకు హోతి కే క్రైస్తవ యువకులు సంతోషం వ్యక్తం చేశారు..



దోమడుగులో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి శంకుస్థాపన

గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

జిన్నారం ప్రజావాయిస్

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో గత గ్రామపంచాయతీ పాలకవర్గం హయాంలో కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వార్డు కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రాథమిక వైద్య పరీక్షలు, అవసరమైన ఆరోగ్య సేవలు గ్రామస్థాయిలోనే అందేలా చూడాలని అన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దశరథ్, మండల వైద్య అధికారి డా. మధుకర్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, వార్డు కౌన్సిలర్లు రాజీ రెడ్డి, రాజశేఖర్, సోనీ, వరలక్ష్మి, నాయకులు గోవర్ధన్ గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ, వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాపోలు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం

ప్రజావాయిస్,మోత్కూర్(నవంబర్ 12):

రాపోలు శేషాద్రి సుగుణమ్మ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని నిరుపేద చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నారై రాపోలు సుదర్శన్, వాసవి దంపతులు రూ.1 లక్ష ఆర్థిక సహాయంగా గురువారం చేనేత సంఘం రాష్ట్ర నాయకులు వనం శాంతి కుమార్ కి స్వయంగా అందజేశారు. నలుగురు నేత కార్మికులకు మగ్గాల కొనుగోలు కొరకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ లు సింగిరెడ్డి పద్మారెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి, కంబం కిరణ్ కుమార్ రెడ్డి,బి ఆర్ ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫైళ్ల సోమిరెడ్డి, డా గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్,కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, చేనేత సంఘం అధ్యక్షుడు వంగరి యరాములు,కోశాధికారి పోచం కన్నయ్య ,నాయకులు గంగుల రాములు, రాపోలు పరంధాములు,పోచం శ్రీను, మంచే గోవర్ధన్, అమరెందర్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి ,మాజీ ఎమ్మెల్యేకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజావాయిస్,మోత్కూర్(నవంబర్ 12):

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ధబ్బేటి విజయ రమేష్ గౌడ్ ల తమ్ముడు నారాయణ, మహేశ్వరి దంపతుల కుమార్తె నేహ వివాహ వేడుక ఈ నెల 20 న కాగా గురువారం తిరుమలగిరిలో మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా గాధరి కిశోర్ కుమార్ లను స్వయంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ధబ్బేటి సోంబాబు గౌడ్ ఉన్నారు.

భట్టు ప్రియాంక జ్ఞాపకాలతో సేవా కార్యక్రమాలు

విద్యార్థుల అభ్యున్నతికి విద్యా సామగ్రి పంపిణీ

జానకినగర్ యువత కోసం క్రీడా గది నిర్మాణానికి శ్రీకారం

ప్రజా వాయిస్, చిలుకూరు,నవంబర్12 :

భట్టు ప్రియాంక జన్మదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలో భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. భట్టు ప్రియాంక జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలనే సంకల్పంతో సొసైటీ ముందుకు సాగుతోంది.ముఖ్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మండలంలోని వివిధ పాఠశాలలకు పుస్తకాలు, బెంచీలు,ఇతర విద్యా సామగ్రిని అందిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తోంది. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు సొసైటీ కృషి చేస్తోంది.ఈ ఏడాది మరో వినూత్న కార్యక్రమానికి సొసైటీ శ్రీకారం చుట్టింది. జానకినగర్ గ్రామ యువతలో



క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించాలని నిర్ణయించింది. ఈ గదిని యువతకు క్రీడలకు సంబంధించిన అవసరాలు, సాధనకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయనున్నారు.ఒకవైపు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ,మరోవైపు యువతలో క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని



పలువురు పేర్కొన్నారు.భట్టు ప్రియాంక జ్ఞాపకాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, విద్యా సేవలు, యువత అభ్యున్నతి ద్వారా చిరస్థాయిగా నిలిపేందుకు సొసైటీ చేస్తున్న ప్రయత్నం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.ఇట్టి కార్యక్రమంలో భట్టు శ్రీనివాస్ (ఫౌండర్ ఉ చైర్మన్),దుంగ్రోతు లాలు (అధ్యక్షులు),రత్నావతు తిర్మల్ (ఉపాధ్యక్షులు),భట్టు వెంకటేశ్వర్లు(జనరల్ సెక్రటరి),భట్టు కేవళ్ పంత్ నాయక్(కాశాధికారి),భట్టు బద్రి పంత్ నాయక్ (జాయింట్ సెక్రటరి),భట్టు విక్రం (ఆర్గనైజింగ్ సెక్రటరి) మాజీ జడ్పీటిసి భట్టు శివాజినాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనంతారం రైతులకు 22-ఏ నిషేధిత జాబితా కష్టాలు

169 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

తొలగిస్తామని ప్రకటించినా అమలుకాని ప్రభుత్వ హామీ

పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందించని అధికారులు

రైతులకు న్యాయం చేయకపోతే బాధితుల పక్షాన పోరాటం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారం ప్రజావాయిస్

గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ పరిధిలోని భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధిత రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 173లోని 59 ఎకరాలు, సర్వే నంబర్ 174/1 నుంచి 174/10 వరకు ఉన్న 110 ఎకరాల భూములను నిషేధిత జాబితాలో



చేర్చడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సీజీఆర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినప్పటికీ, నేటికీ ఆ ప్రకటన కార్యరూపం దాల్చకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని, నిషేధిత జాబితా నుంచి సంబంధిత భూములను తొలగించి బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే రైతులకు అండగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం చేస్తామని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, బండాల భాస్కర్, హనుమంతు పాల్గొన్నారు.

దహేగాం గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు

నీటి ఎద్దడి నివారణ, ఆధునిక సాగు యాజమాన్య పద్ధతులపై అన్నదాతలకు దిశానిర్దేశం

బిందు సేద్యం, ఎరువుల యాజమాన్యం మరియు నేలలో తేమ సంరక్షణపై క్షేత్రస్థాయి వివరణ

పంట దిగుబడి, రవాణా మరియు విక్రయ సదుపాయాలపై రైతులకు పూర్తి అవగాహన

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

బజార్‌హత్నూర్ మండలంలోని దహేగాం గ్రామ సర్పంచ్ దువ్వూర్ లక్ష్మణ్ ఆయిల్ పామ్ తోటలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రియూనిక్ సంస్థ ప్రాంతీయ నిర్వాహకులు నవీన్ పాల్గొని మాట్లాడుతూ... ఆయిల్ పామ్ సాగులో చేపట్టవలసిన వివిధ ఆధునిక యాజమాన్య పద్ధతులను విపులంగా



వివరించారు. ముఖ్యంగా వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటలో ఏర్పడే నీటి ఎద్దడిని ఎలా అధిగమించాలి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటినప్పటి నుంచి దిగుబడి ప్రారంభమయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎకరాకు లభించే గెలల దిగుబడి, రవాణా మరియు విక్రయ సదుపాయాల గురించి తెలియజేశారు.దహేగాం గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంటలో ఆశించే వివిధ చీడపీడలు, వాటి నివారణ చర్యలు మరియు పంటకు అవసరమైన నీటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అనంతరం సముదాయ నిర్వాహకులు జాదవ్ మనోజ్ మాట్లాడుతూ... బిందు సేద్యం ప్రాముఖ్యత, నీటితో పాటు ఎరువులను మొక్కలకు ఒకేసారి సమతుల్యంగా అందించే విధానం మరియు నేల పైపొరను ఆకులతో కప్పి ఉంచే పద్ధతుల ద్వారా తేమను కాపాడుకోవడం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో దహేగాం గ్రామ సర్పంచ్ దువ్వూర్ లక్ష్మణ్, ప్రియూనిక్ సంస్థ ప్రతినిధులు నవీన్, జాదవ్ మనోజ్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్ కుమార్ మరియు వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తండ్రి ఆస్తిలో కొడుకుకు జన్మహక్కు ఉంటుందా? సుప్రీంకోర్టు కీలక తీర్పు

తండ్రికి చెందిన ఆస్తిలో కొడుకు జన్మహక్కు కింద వాటా కోరలేడని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాత నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తి పంపకాల తర్వాత తండ్రికి ప్రత్యేక ఆస్తిగా మారితే, అందులో కొడుకుకు పుట్టుకతోనే హక్కు ఏర్పడదని పేర్కొంది. ఈ మేరకు ఆస్తిలో సగం వాటా కోరుతూ దాఖలైన అప్పీల్‌ను కొట్టివేసింది.ఈ కేసు 1997లో దాఖలైన ఆస్తి విభజన వ్యాజ్యానికి సంబంధించినది. 1,811 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి తొలుత తన తాతకు చెందిందని, వారసత్వంగా తనకు జన్మహక్కు వచ్చిందని ఓ మైనర్ బాలుడు కోర్టును ఆశ్రయించాడు. తల్లి ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయించి ఆస్తిలో సగం వాటా కోరాడు.అయితే, ఆ బాలుడు పుట్టకముందే తాత మరణించారని, వారసత్వ ప్రక్రియ ప్రారంభమైందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది. తాత ఆస్తిపై 1993లోనే విభజన ప్రక్రియ ప్రారంభమైంది. 1994 జనవరి 6న బాలుడు జన్మించగా, అదే ఏడాది ఫిబ్రవరి 3న ఆస్తి విషయంలో ఒప్పందం కుదిరింది.హిందూ వారసత్వ చట్టం-1956 ప్రకారం తాత ఆస్తి ఆయన క్లాస్-1 వారసులకు సంక్రమించిందని ధర్మాసనం పేర్కొంది. ఆస్తి విభజన తర్వాత ఒక్కొక్కరికి వచ్చిన వాటాలు



వారి ప్రత్యేక ఆస్తులుగా మారాయని వివరించింది. ఈ క్రమంలో బాలుడి తండ్రికి వచ్చిన వాటా కూడా ఆయన వ్యక్తిగత ఆస్తిగా మారిందని తెలిపింది.తండ్రి తన వాటాను విక్రయించినప్పటికీ ఆ అమ్మకపు పత్రాలను ఎవరూ సవాలు చేయలేదని కోర్టు గుర్తించింది. పంపకాల్లో తండ్రికి వచ్చిన ఆస్తిపై కుమారుడికి జన్మహక్కు ఉండదని, ఆ ఆస్తిలో అతడు ఉమ్మడి హక్కుదారుడిగా (కోపార్సెనర్) హక్కు పొందలేడని స్పష్టం చేసింది. దీంతో కింది కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంటూ అప్పీల్‌ను కొట్టివేసింది.



రైతాంగ సమస్యలపై సమరభేరి

ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

మల్లు లక్ష్మి పిలుపు.. సిరికొండలో ఇంటింటా ప్రచారం

ప్రజా వాయిస్, మోతె, నవంబర్ 12:-

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించే అఖిలభారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం మోతె మండలం సిరికొండలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని, సమగ్ర రుణమాఫీ అమలు చేయాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని అన్నారు. ఈ నెల 15న ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే రైతు గర్జన సభకు మాజీ ఎంపీ బృందాకరత్ హాజరవుతారని తెలిపారు.

సీపీఎంలో యువకుడి చేరిక

సిరికొండకు చెందిన నవిలే ఉపేందర్ సీపీఎంలో చేరగా, మల్లు లక్ష్మి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీఐటీయూ మండల నాయకులు కాంపాటి శ్రీను, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి.డమర్తి అశోక్, రైతు సంఘం నాయకులు మీసాల వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు, ఐద్వా మండల నాయకురాలు కాంపాటి నాగమ్మ, బొర్రా మైసయ్య, మామునూరి నారాయణ, వేల్పుల వెంకన్న, కాంపాటి వెంకయ్య, బొర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ లో నూతన కాంప్లెక్స్ కు భూమిపూజ

గ్రామ సర్పంచ్ డి.వై. నర్సిములు

ప్రజావాయిస్/తాండూరు:

పెద్దేముల్ గ్రామపంచాయతీ ఆవరణలో నూతన కాంప్లెక్స్ భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ డి.వై. నర్సిములు, ఉపసర్పంచ్ డి.వై. ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి లాలప్ప ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ డి.వై. నర్సిములు మాట్లాడుతూ.. నూతన కాంప్లెక్స్ భవన నిర్మాణంతో గ్రామపంచాయతీ కార్యకలాపాలకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నూతన కాంప్లెక్స్ భవన నిర్మాణానికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యే మా ప్రాధాన్యత – పరిష్కారమే మా లక్ష్యం అని సర్పంచ్ డి.వై. నర్సిములు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్ల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకుల లీలే దీక్ష

ప్రజా వాయిస్,కరీంనగర్

(నవంబర్ 12):



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలోని లా మరియు పీజీ కాలేజీలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి, విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించాలని విద్యార్థి నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ లో వివిధ కారణాల వల్ల సాధారణ అడ్మిషన్ ప్రక్రియలో సీట్లు పొందలేకపోయిన అనేక మంది విద్యార్థులు లా, పీజీ విద్యను అభ్యసించేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు లా విద్య అందుబాటులో ఉండేలా, యూనివర్సిటీ నిబంధనలకు అనుగుణంగా మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వీసీ ఉమేష్ కుమార్ పక్షపాతం లేకుండా విద్యార్థుల విద్యా భవిష్యత్తును,యూనివర్సిటీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, లా కాలేజీ, పీజీ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించే విధంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలిపారు..



మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఓదార్పు..

సత్యనారాయణ రాజు దశదినకర్మకు హాజరు

చిత్రపటానికి పుష్పాంజలి..కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

ప్రజా వాయిస్, చిలుకూరు:

ఆప్తుడిని కోల్పోయిన కుటుంబానికి అండగా నిలిచి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన బ్రహ్మాండబేరీ సత్యనారాయణ రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన ఆయన దశదినకర్మ కార్యక్రమానికి మల్లయ్య యాదవ్ హాజరై నివాళులర్పించారు.మృతుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా అంజలి సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. సత్యనారాయణ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆకర్షణీయంగా కావాలి



హాలియా కార్పెంటర్ యూనియన్ నూతన అధ్యక్షుని ఎన్నిక

అధ్యక్షునిగా కాతోజు ఎల్లయ్య చారి ప్రమాణ స్వీకారం

ప్రజా వాయిస్ : హాలియా :

హాలియా మున్సిపాలిటీ పరిధిలో కార్పెంటర్ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కాతోజు ఎల్లయ్య చారి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా చేనోజు మోహనాచారి, సోనగంటి సాగరాచారి, మేలోజు శ్రీనివాసాచారి, కంచోజు కృష్ణమాచారి, కొత్తూరు తారక బ్రహ్మచారి, బొడ్డుపల్లి వెంకటాచారి వ్యవహరించనున్నారు.ప్రధాన కార్యదర్శులుగా రాజయ్య చారి, పోరోజు శేఖరాచారి, బైరోజు రవీంద్ర చారి, బొడ్డుపల్లి హేమంత్ కుమార్, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటాచారి, సోనగంటి రవిచారి, బొల్లోజు మురళి చారి, పోలోజు వెంకటాచారి, కోశాధికారులుగా చౌడోజు గణేష్ చారి, బాణాల నాగచారి ఎన్నికయ్యారు.ముఖ్య సలహాదారులుగా బొడ్డుపల్లి ద్రోణాచారి, బొడ్డుపల్లి దుర్గాచారి, పోలోజు సైదాచారి, గౌరవ సలహాదారులుగా ముమ్మడి ధర్మచారి, సోనగంటి లక్ష్మణ చారి, ఓరువాల సత్యనారాయణ చారి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ సభ్యులు, నూతన కార్యవర్గ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

66 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.. రూ. 66.07 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి



నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి

పేదింటి ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణానికి చెందిన 50 మంది, నిర్మల్ గ్రామీణ మండలానికి చెందిన 16 మంది కలిపి మొత్తం 66 మంది పేదింటి ఆడపడుచులకు రూ. 66,07,656 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, బీజేపీ నాయకులు, సంబంధిత అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

అంగన్వాడీలో ఉదయం టిఫిన్ ప్రారంభం

ప్రజావాయిస్ /తాండూరు:

పెద్దేముల్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ నం.3లో చిన్నారులకు ఉదయం టిఫిన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ డి.వై. నర్సిములు,ఉపసర్పంచ్ డి.వై. ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప చేతుల మీదుగా ప్రారంభించారు. చిన్నారులకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఎదుగుదల, సమగ్ర అభివృద్ధికి అవసరమైన పోషకాహారాన్ని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందేలా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషకాహారంతో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుకతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

మోతె మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

ఎనిమిది గ్రామాల్లో పరామర్శలు.. అనారోగ్య బాధితులకు పలకరింపు

ప్రజా వాయిస్, మోతె, నవంబర్ 12:-



కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి శుక్రవారం మోతె మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలపనున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్ర రాములు నాయక్‌తో పాటు మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని చికిత్స పొందుతున్న సర్వారం మాజీ సర్పంచ్ మిక్కిలినేని ఇందిరను కలసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోనున్నారు.ఉదయం 11 గంటలకు బోడబండ్ల గూడెంలో కాంపెల్లి వెంకటనారాయణ కుటుంబ సభ్యులను, 11.30 గంటలకు రాంపురం తండాలో కొర్ర రాములు నాయక్‌ను, మధ్యాహ్నం 12 గంటలకు రాయికుంట తండాలో భుక్య బిచ్చ కుటుంబ సభ్యులను, 12.30 గంటలకు రాందాస్ తండాలో భూక్య దస్రు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు సర్వారంలో మేడిపల్లి మల్లయ్య కుటుంబాన్ని, 1.15 గంటలకు మిక్కిలినేని ఇందిరను కలుస్తారు. 1.40 గంటలకు బుర్కచర్లలో బొమ్మగాని భాగ్యమ్మ కుటుంబాన్ని, 2 గంటలకు అప్పన్నగూడెంలో సోమగాని సుక్కమ్మ కుటుంబాన్ని, 2.30 గంటలకు రావిపహాడ్‌లో వీరమల్ల బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొనాలని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కోరారు.



చిన్నారుల్లో న్యుమోనియా నివారణపై ప్రత్యేక అవగాహన - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'సాన్స్' కార్యక్రమం

జలుబు, దగ్గు, న్యుమోనియా లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించాలని సూచన

చిన్నారుల ప్రాణాలకు ముప్పుగా మారే శ్వాసకోశ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వెల్లడి

గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి వైద్యాధికారి దిశానిర్దేశం

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం చిన్నారుల్లో న్యుమోనియా నివారణ మరియు నియంత్రణ కోసం ఉద్దేశించిన 'సాన్స్' కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సద్దాం వైద్య సిబ్బంది మరియు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఐదేళ్ల లోపు చిన్నారుల్లో న్యుమోనియా అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని, దీని పట్ల తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.చిన్నారుల్లో సాధారణంగా కనిపించే జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పక్కటెముకలు లోపలికి గుంజుకోవడం వంటి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తక్షణమే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన చికిత్స అందించాలని వైద్యాధికారి సద్దాం స్పష్టం చేశారు. తల్లిపాలు పట్టడం, పోషకాహారం అందించడం, సకాలంలో టీకాలు వేయించడం ద్వారా న్యుమోనియాను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఈ విషయాలపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి ప్రేమలత, ఆరోగ్య పర్యవేక్షకులు ఏ. సంతోష్, బి. స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.